19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

ఆదివారం 21 డిసెంబరు 2025

పేజీలు 8

# పరిశుభ్రంగా ఉందాం.. ఆరోగ్యంగా జీవిద్దాం

## గ్రామాలు, పట్టణాల పరిశుభ్రతే లక్ష్యంగా 'స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర' - స్వచ్ఛ కార్యక్రమాల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలి

## అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి





పొన్నలూరు, మేజర్‌న్యూస్ : గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 3వ శనివారం 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుచున్నదని, ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. శనివారం పొన్నలూరు మండల కేంద్రంలో జరిగిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 50 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను, సైడు కాలువలను ప్రారంభించారు. అలాగే 15 లక్షలతో ఎస్.సి కాలనీలో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు, సైడు కాలువలకు శంఖుస్థాపన చేశారు. అనంతరం ఎస్.సి కాలనీలో ఇంటింటికి వెళ్లి స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక కమ్యూనిటి హాల్లో స్థానిక ప్రజల సమక్షంలో సెమి క్రిస్మస్ వేడుకల్లో భాగంగా కేక్‌ను కట్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని, ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. స్వచ్ఛత ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని పిలుపునిచ్చారు. ప్రజలు కూడా స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగస్వాములై స్వర్ణాంధ్ర ప్రదేశ్ కలలను సాకారం చేయాలని మంత్రి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్దే లక్ష్యంతో పనిచేస్తున్నదని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూఈ రోజు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మిగతా 8లో

# జిల్లాలోని బీచ్‌ల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

- పర్యాటకులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు
- జనవరి ఒకటి నుంచి పూర్తిస్థాయి సౌకర్యాలు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్
- పర్యాటకులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం: ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య



సూర్యప్రతినిధి, బాపట్ల

రెండు తెలుగు రాష్ట్రాల నుంచి బాపట్ల జిల్లా బీచ్‌లకు పర్యాటకులు అధిక సంఖ్యలో వస్తున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే లిస్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రంలో భాగంగా శనివారం ఉదయం బాపట్ల జిల్లా మిగతా 8లో




# బాపట్ల కలెక్టర్‌కు సీఎం చంద్రబాబు ప్రశంసలు

సూర్యప్రతినిధి, బాపట్ల

నిషేధిత భూముల జాబితా నుంచి బాపట్ల జిల్లాలోని పట్టా భూములను అత్యధికంగా తొలగించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి ప్రశంసలు అందుకున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. నిషేధిత భూముల జాబితా, చుక్కల భూముల జాబితా నుంచి భూములను తొలగించడంపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం శనివారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. అధికారుల సమష్టి కృషితోనే బాపట్ల జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని, సీఎం నుంచి అందుకున్న మిగతా 8లో








# క్రీస్తుమార్గం అనుసరణీయం: కలెక్టర్ పి.రాజాబాబు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : డిఆర్‌డిఏ, వెలుగు ఆధ్వర్యంలో ఒంగోలు అంబేద్కర్ భవనంలో సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఏసుక్రీస్తు చూపిన ప్రేమ, జాలి, క్షమ మార్గాలు మనందరికీ అనుసరణీయమని కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. కేకు కట్ చేసి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ బి.చిన ఓబులేసు, డిఆర్‌డి ఎపిడి నారాయణ, డ్వామా పిడి జోసఫ్‌కుమార్, ఏపీ సీపీడీసీఎల్ ఎస్.ఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఎస్.ఈ అశోక్, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీప్రసన్న, కమిషనర్ వెంకటేశ్వరరావు, ఎల్‌డిఎం రమేష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జాన్సన్, శ్రీధర్ రెడ్డి, కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# అధిక ధరలకు యూరియా అమ్మితే కఠిన చర్యలు

**సూర్యప్రతినిధి, బాపట్ల**

చీరాల,డిశంబర్ 20 : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అవసరమైన మేరకు యూరియా అందజేస్తుందని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం చీరాల పట్టణంలోని శ్రీ అన్నపూర్ణ ఫెర్టిలైజర్ షాపును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా యూరియా కోసం వచ్చిన రైతు తో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా వ్యాపారస్తులు ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువగా వసూలు చేస్తున్నార, మీ గ్రామంలోని రైతు సేవ కేంద్రం ద్వారా ప్రభుత్వం యూరియా అందజేస్తుంది కదా, ఎన్ని ఎకరాలలో



పంటలు పెట్టారు, ఉంది ఎంత యూరియా అవసరమవుతుంది, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా డబ్బులు వచ్చాయా వంటి వివరాలను రైతును అడిగి జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. జిల్లాలు ఎక్కడ కూడా యూరియా కొరతలేదని యూరియా అవసరమైన ప్రతి రైతు సమీపంలోనే రైతు సేవ కేంద్రం ద్వారా కొనుగోలు చేసుకోవాలన్నారు తెలిపారు. రసాయనిక ఎరువులు వాడకం తగ్గించుకొని ప్రకృతి వ్యవసాయం చేసుకోవడం వల్ల ఖర్చులు తగ్గి ఆదాయం పెరుగుతుందని కలెక్టర్ రైతు సూచించారు. ఎక్కడైనా అధిక రేట్లకు యూరియాను అమ్మినట్లయితే జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ 77028 06804 కు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. కలెక్టర్ వెంట చీరాల రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్ నాయుడు ఇన్చార్జిల్లా వ్యవసాయ అధికారిని అన్నపూర్ణ తదితరులు ఉన్నారు.



## ప్రసన్నాంజనేయునికి దశ సహస్ర కదిలి ఫలార్చన



అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామివారి దేవస్థానంలో అమావాస్య సందర్భంగా శుక్రవారం స్వామివారికి దశ సహస్ర కదలి ఫలార్చన వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కుర్రవానిపాలెం వాస్తవ్యులు నాదెండ్ల కోటేశ్వరరావు దంపతులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. స్వామివారి తీర్థ ప్రసాదం ఇచ్చి వారిని పాలకమండలి అధ్యక్షుడు చుండూరి మురళిసుధాకర్ రావు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మదమంచి తిమ్మనాయుడు ఘనంగా సన్మానించుకున్నారు. పూజా కార్యక్రమాల నియు ఆలయ వేద పండితులు వంగల హరి శంకరావధాని నేతృత్వంలో ఘనంగా జరిగాయి.



## ఇంకొల్లులో142 పశువులకు ఉచిత వైద్యసేవలు

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: రాష్ట్రీయ గోకుల్ మిషన్ మరియు పశుగణాభివృద్ధి సంస్థ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఇంకొల్లు మండలంలోని దుద్దుకూరులో శనివారం ఉచిత పశువైద్య శిబిరం జరిగింది. శిబిరంలో 142 పశువులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 65 పశువుల గర్భకోశ వ్యాధులకు, 45 దూడలకు నట్టల నివారణ మందులు, 32 పశువులకు సాధారణ వ్యాధులకు చికిత్స చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇంకొల్లు ఏరియా సహాయ సంచాలకులు డాక్టర్ ఎల్లూరి వెంకట భార్గవ పాడి రైతులకు వివిధ వ్యాధులకు వచ్చు లక్షణాలను గురించి, నివారణ చర్యలను గురించి అవగాహన కల్పించారు. శిబిరంలో దుద్దుకూరు గ్రామ టి.డి.పి అధ్యక్షులు మన్నె చింపిరయ్య, ఇడుపులపాడు పశువైద్యాధికారి డాక్టర్ ఎస్.రవికుమార్, చందలూరు పశువైద్యాధికారి డాక్టర్ టి.అనూష, సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మండలం, విజయనగర కాలనీలో శనివారం దుడ్డు ముత్తయ్య మరియు కోటేశ్వరమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకను నిర్వహించారు. ట్రస్ట్ గత కొన్ని సంవత్సరాలుగా వృద్ధులు, వితంతువులు, ఆర్థిక సహాయం అవసరమున్న విద్యార్థులు, పేదలకు సేవల కార్యక్రమాలు నిర్వహిస్తోంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మృత్యుంజయ హాజరై దైవ సందేశం, క్రీస్తు బోధనలు అందించారు. ట్రస్ట్ అధ్యక్షులు దుడ్డు భాస్కరరావు గారు, గ్రామస్థుల సేవలందిస్తున్న వ్యక్తులను సన్మానించి, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ట్రస్ట్ నిర్వాహకులు దుడ్డు ప్రసాద్ మాట్లాడుతూ, మా వంతుగా సమాజానికి సేవ చేస్తున్నామని అన్నారు. గ్రామస్థులు, యువత, రాజకీయ నాయకులు, ట్రస్ట్ కుటుంబ సభ్యులు పాల్గొని ప్రేమ విందుతో ముగిసింది.

## పది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నగరం, మేజర్ న్యూస్: రేపల్లె నియోజక వర్గ పరిధిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్, ఎయిడెడ్, గురుకుల ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ ఆధ్వర్యంలో తానా ఆర్థిక సహకారంతో 2026వ సంవత్సరం ఎస్ఎస్‌సి మోడల్ టెస్ట్ పేపర్లు, స్టడీ మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షుడు ఎంవి సుబ్రహ్మణ్యం తెలిపారు. తానా సహకారంతో 2 వేల మంది 10వ తరగతి విద్యార్థులకు ఈ నెల 22వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంటకు స్ధానిక మండల పరిధిలోని అల్లపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉల్లిపాలెంలో పంపిణీ చేస్తామని, విద్యాశా ఖాధికారులు, రోటరీ క్లబ్ సభ్యులు, యుటిఎఫ్ నాయకులు పాల్గొంటారన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం: సిడిపిఓ



అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ప్రజల ఆరోగ్యానికి పరిసరాలు పరిశుభ్రత సోపానమని అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని ఏ లక్ష్మీదేవి అన్నారు. శనివారం యలవర్రు గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛభారత్ మిషన్ సేవా కార్యక్రమంలో సిడిపిఓ లక్ష్మీదేవి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యం బాగుంటుందన్నారు. పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అన్నారు. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఇల్లు,ప్రతి వీధి శుభ్రంగా ఉండాలని సూచనలు చేశారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్తను తడి చెత్త,పొడి చెత్తగా వేరు చేసి పంచాయతీ సిబ్బందికి అందజేయాలన్నారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని, ప్రతి ఒక్కరు చెట్లను నాటి వాటిని సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో సూపర్వై జర్లు విజయలక్ష్మి, నాంచారమ్మ,ఎంపీటీసీ ఝాన్సీ రాణి, అంగన్వాడి కార్యకర్తలు కమల కుమారి, సుజాత,సంగీతలక్ష్మి ,తల్లులు,ప్రజలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్రలో ఎంపిటిసి తాండ్ర



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం పరిధిలోని నల్లమోతువారి పాలెం గ్రామాలలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలలో నాయకులతో కలిసి పాల్గొని గ్రామస్తులు, ఉద్యోగస్తుల చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించి గ్రామాలలో నిర్వహించిన అవగాహన ర్యాలీలలో పాల్గొన్న ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు, రాష్ట్ర మాజీ సైనికుల అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. కొత్త నందాయ పాలెం గ్రామంలో నిర్వహించిన ర్యాలీ అనంతరం సర్పంచ్ ఆట్ల వెంకటేశ్వరమ్మ అయ్యప్ప రెడ్డి తో కలిసి పారిశుధ్య కార్మికులకు మాస్క్ లు, గ్లౌజ్ లు, హెల్మెట్ లతో కూడిన పారిశుధ్య కిట్లు అందించిన ఆ సెగ్మెంట్ ఎంపీ టీసీ సభ్యులు, రాష్ట్ర మాజీ సైనికుల అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. కార్యక్రమాలలో టీడీపీ సీనియర్ నాయకులు ఆట్ల అయ్యప్ప రెడ్డి, నల్లమోతువారి పాలెం టీడీపీ యూనిట్ ఇంచార్జి మాడా శ్రీనివాసరావు, జనసేన ఇంచార్జి గరి గంటి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు షేక్ షాహిన్, ఆట్ల మురళి రెడ్డిలు, సచివాల యం సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రీడలతో క్రమశిక్షణ, నిబద్ధత, సహనం



నగరం, మేజర్‌న్యూస్: క్రీడలు జీవితంలో ప్రధాన భాగమని, క్రమశిక్షణ, నిబద్ధత, సహనాన్ని నేర్పిస్తాయని, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ పోటీలు, వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్ర స్థాయిలో కళాశాల విద్యార్థులు మెడల్స్ సాధించటం అభినందనీయమని స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి అన్నారు. శనివారం కళాశాలలో ఆయన మాట్లాడుతూ విశ్వ విద్యాలయ పరిధిలో ఎనిమిది గోల్డ్ మెడల్స్, నాలుగు సిల్వర్ బ్రాంజ్ మెడల్స్ సాధించటం సంతోషంగా ఉందన్నారు. పాలక వర్గ వైస్ ప్రసిడెంట్ ఎన్‌వికె ప్రసాద్ మాట్లాడుతూ కళాశాలకు చెందిన ఐదుగురు క్రీడాకారులు ఆ ల్ ఇండియా స్థాయిలో ఎంపిక కావటం గర్వకారణమన్నారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సి పల్ డాక్టర్ పి. శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్ వి. సాం బమూర్తి, అధ్యాపకులు పి. వెంకట నారాయణ, పి. ప్రసన్నబాబు, ఎం. కోకిల, బి. వెంకటరావు, డాక్టర్ సురేష్, కార్యాలయ సూపరింటెండెంట్ పి. అమరేష్‌రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## సైన్స్ ఎగ్జిబిషన్ పోటీల్లో విద్యార్థులకు బహుమతులు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని అడవుల దీవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 18వ తేదీ జరిగిన మండల స్థాయి ఎగ్జిబిషన్ పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలు బాపట్ల మున్సిపల్ హై స్కూల్ నందు శనివారం మేనేజ్మెంట్ విభాగంలో నిర్వహించారు. ఈ పోటీలలో నిజాంపట్నం మండలం నక్షత్ర నగర్ హైస్కూల్ విద్యార్థులు సాయి చారిష్మా, అక్షయాలు రూపొందించిన ప్రాజెక్టుకు ద్వితీయ బహుమతి సాధించారు. గెలుపొందిన విద్యార్థులకు గైడ్ టీచ్చుగా ఎస్. సిరివెన్నెల వ్యవహరించారు. బహుమతులు సాధించిన విద్యార్థులను డీఈవో సింగ్ శ్రీనివాస్, డి ఎస్ ఓ సాదిక్ మరియు నిజాంపట్నం మండల విద్యాశాఖ అధికారులు ఆర్ శోభాచంద్, జి శేషంగో పాలంలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రాగిణి, మండల కోఆర్డినేటర్ పివి. శ్రీనివాసరావు అభినందించారు.



## పోలియో రహిత సమాజం నిర్మిద్దాం

పర్చూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది సంయుక్తంగా. శనివారం పర్చూరులో పల్స్ పోలియో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక బొమ్మ సెంటర్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ పృథ్వి మాట్లాడుతూ మానవుని శరీరంలో ఏ అవయవం పని చేయని యెడల మానవుని మనుగడ కష్ట సాధ్యమవుతుందని నేడు జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదు సంవత్సరాలు లోపు శిశువులకు తప్పనిసరిగా పోలిచుక్కలు వేయించి వారి బంగారు భవిష్యత్తుకు. బాటలు వేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ రోటరీ సభ్యులు, ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ శాంతి సాయి. సిబ్బంది సిడిపిఓ సుభద్ర అంగన్వాడి కార్యకర్తలుహైటెక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

## భూమి హక్కు పత్రాలు మంజూరు



నగరం, మేజర్‌న్యూస్: స్వంత స్థలాలుండి, ఎలాంటి పత్రాలు లేని వారికి భూమి హక్కు పత్రాలు మంజూరు చేసేందుకు ఆయా గ్రామ పంచాయితీల్లో సర్వే నిర్వహిచనున్నామని ఎంపీడీఓ ఎం. శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వామిత్వ సాంకేతిక పరిజ్ఞానంతో గ్రామ పంచాయితీల స్వంత వనరుల ఆదాయాన్ని మెరుగుపర్చేందుకు ఆయా పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్వేయర్లు, విఆర్ఓలతో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. తొలుత మండల కేంద్రమైన నగరంతో పాటుగా పెద్దవరం గ్రామంలో ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓలు డి. శ్రీనివాసరావు, అబిద్ హుస్సేన్, ఆయా పంచాయితీ కార్యద ర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెం ట్లు, సర్వేయర్లు, విఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com





## అయ్యప్ప సన్నిధిలో మహాన్నదానం

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని నడి ఒడ్డు నాకు తెలిసి ఉన్న హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయ ప్రాంగణంలో శనివారం మహాన్నదాన కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమైంది. కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ మహాన్న దానాన్ని ప్రారంభించి అన్నదానం ద్వారా సమాజానికి సేవ చేయడమే నిజమైన ఆధ్యాత్మికతని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, బైరెడ్డి జయరామిరెడ్డి, అయ్యప్పస్వామి దేవస్థాన కమిటీ ఛైర్మన్లు కావిటి సుబ్బయ్య, గుత్తి రాజా, కొండిశెట్టి వెంకటరమణయ్య, ఇర్రి కోటిరెడ్డి, నల్లబోతుల వెంకటేశ్వర్లు, మండ్ల రమణయ్య, మల్లిఖార్జున, ఓగూరు నరసింహారావు, రాచూరి సురేష్ ,హనుమంతరావు తదితరులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహాన్నదానంలో పాల్గొన్నారు.

## పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు కృషి

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధే లక్ష్యంగా మున్సిపాలిటీ ముందుకు సాగుతోందని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ తెలిపారు. గురువారం పట్టణంలోని 5వ వార్డులో రాజుల ఆదిరెడ్డి గృహం నుంచి కందుకూరు ఆర్ అండ్ బి రోడ్డు వరకు రూ. 29.50లక్షల నిధులతో చేపడుతున్న నూతన డ్రైనేజ్ నిర్మాణ పనులను చైర్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజ్ పనులను నాణ్యత ప్రమాణాల్లో ఎలాంటి రాజీ లేకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అలాగే రోడ్డును సముచితంగా లెవెలింగ్ చేసి వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రజల సౌకర్యమే ప్రధాన లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పీక నొక్కుతూ మోడీ ప్రభుత్వం తేస్తున్న విబి జీరామ్ జి బిల్లును వ్యతిరేకిస్తూ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చీమకుర్తి తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కంకణాల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు, సీఐటీయూ జిల్లా నాయకులు పి.ఆంజనేయులు, ప్రజాసంఘాల నాయకులు పొత్తూరి సురేష్ పి ఓబుల్ రెడ్డి,ఇ నాగయ్య, టి శ్రీను, ఎం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ





గిద్దలూరు మేజర్‌న్యూస్: పట్టణంలో రూ. 1 కోటి 4 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్లు, మరియు డ్రైనేజీల నిర్మాణానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి భూమిపూజ చేసి శిలాఫలకాలను ప్రారంభించారు. గిద్దలూరు పట్టణం, రాచర్ల రోడ్డు లోని హనుమాన్ కాలనీలో రూ.13లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టనున్న సిమెంట్ రోడ్డుకు భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం కోటగడ్డ వీధిలో రూ.26లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణానికి, 16వ వార్డులోని నక్కల వాగు జెట్.టీ.ఎస్ నుండి పాములపల్లె ప్రధాన రహదారి వరకు రూ.35.00లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డుకు, నల్లబండబజారు 17వ వార్డులో రూ. 30.55 లక్షలతో నిర్మించనున్న డ్రైనేజీలు మరియు సిమెంట్ రోడ్లకు, భూమి పూజ చేసి శిలా ఫలకాలను ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అభివ ృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుస్తున్నామని, గ్రామాల్లో, పట్టణాల్లో సిమెంట్ రోడ్లు, డ్రైనీజీలు, మౌళిక వసతుల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మున్సిపల్ కమిషనర్ ఈవి. రమణబాబు, తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, ఉపాధ్యక్షులు పందీటి రజిని బాబు, ప్రధాన కార్యదర్శి బొజ్జా రంగనాథ్, పట్టణ కౌన్సిలర్లు పాలుగుళ్ళ చిన్న శ్రీనివాసరెడ్డి, లోక్కు రమేష్, ఉలాపు బాలచెన్నయ్య, అబ్బు ఓబయ్య, షేక్ మహమ్మద్ రఫీ, పల్లె శ్రీనివాసరెడ్డి, వెంకటప్ప, బోయిలపల్లె కిషోర్, మండ్ల శ్రీను, మరియు పట్టణ నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్వోల సమస్యలు పరిష్కరించాలి

**కలెక్టర్‌ను కలిసిన గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం బృందం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ప్రతినిధులు శనివారం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ ఛాంబర్‌లో కలిసి డిమాండ్లతో కూడిన వినతిని అందజేశారు. ప్రధానంగా గ్రేటు 2 విఆర్‌ఓలకు గ్రేడ్ వన్ వీఆర్వోగా ప్రమోషన్ ఇవ్వాలని కోరారు. గ్రేడ్ వన్ వీఆర్వోలకు సీనియర్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ ఇవ్వాలని, జిల్లాలోని ఈవార్వోలకు 6 సంవత్సరాల, 12 సంవత్సరాల ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, వివిధ కారణాల చేత సస్పెన్షన్ గురైన విఆర్వోలకు పెండింగ్ ఎంక్వాయిరీ కింద పోస్టింగ్ జరిగింది. వీరిపై ఉన్న అభియోగాలకు విచారణ అధికారి చేత విచారణ చేసి వారికి రావాల్సిన ఆర్థికమైన ప్రయోజనాలను మంజూరు చేయాలనితో పాటు పలు డిమాండ్లను వినతి రూపంలో కలెక్టర్‌కు అందజేశారు. కలెక్టర్‌ను కలిసిన



వారిలో సంఘం జిల్లా అధ్యక్షులు వైబి రంగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏసి ఆదిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రవి కుమార్, జిల్లా ట్రెజరర్ కె.జానయ్య, ఉపాధ్యక్షులు వెంకట రామయ్య, కనిగిరి డివిజన్ సెక్రటరీ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# 'పల్స్‌పోలియో'ను విజయవంతం చేయండి




**అవగాహన ర్యాలీలో డిఆర్వో ఓబులేసు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లాలో 'పల్స్ పోలియో' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసు పిలుపునిచ్చారు. జిల్లా అదనపు వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బాలాజీ, జిల్లా ఇమ్యూనికేషన్ అధికారి డాక్టర్ కమల ఆధ్వర్యంలో శనివారం ప్రకాశం భవనం వద్ద చేపట్టిన పల్స్ పోలియో అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసు మాట్లాడుతూ పల్స్ పోలియో చుక్కలు అప్పుడే పుట్టిన బిడ్డ దగ్గర నుండి ఐదు సంవత్సరముల పిల్లలందరికీ నేడు ఆదివారం పల్స్ పోలియో చుక్కలు వేయించాలని ప్రజలను కోరారు. పోలియో రహిత దేశంగా ఇండియా ఉన్నదని తెలిపారు. జిల్లా అదనపు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బాలాజీ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో జనాభా 24 లక్షల 66, 648 ఉందని జీరో టు ఫైవ్ ఇయర్స్ పిల్లలు 2,42,112పిల్లలు ఉన్నారని తెలిపారు. మొత్తం రెవెన్యూ గ్రామాలు 822 హ్యాబిటేషన్స్ 1351 ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమినైజేషన్ అధికారి డాక్టర్ కమల, జిల్లా ఆరోగ్య విస్తరణ, మీడియా అధికారి బెల్లం నరసింహారావు, శ్రీనివాసరావు, సరోజమ్మ, ఆశాలు ర్యాలీలో పాల్గొన్నారు.



## అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో తహసీల్దార్ సందర్శన

కొండపి, మేజర్‌న్యూస్: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ముస్తాబు కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలను కొండపి తహసీల్దార్ శీలం శ్రీనివాసరావు సందర్శించారు. ఈ సందర్భంగా బాలికలకు పలు సూచనలు చేస్తూ ఉతికిన శుభ్రంఅ ఉండేటటువంటి బట్టలను ధరించాలని, చేతులు శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలన్నారు. తలకు నూనె పెట్టుకుని తల దువ్వుకొని, ముఖానికి పౌడర్ పూసుకుని తరగతులకు వెళ్లాలని తెలియచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు పదో తరగతి విద్యార్థినీలకు ఇంగ్లీషు, లెక్కలు సబ్జెక్టులను బోధించారు. అనంతరం పరీక్ష పెట్టి బహుమ తులు అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి, పాఠశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని వినతి



పంగులూరు, మేజర్ న్యూస్: మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం చట్టాన్ని కొనసాగించాలని, పేరు మార్చి చట్టం ను నీరుగార్చే ప్రయత్నాన్ని నిలుపుదల చేయాలని పంగులూరు మండలం ఉపాధి కూలీలు కోరారు. ఈమేరకు తహసిల్దార్ సింగారావుకు వినతిపత్రం అందజేశారు. ఉపాధి హామీ పథకం వలన కూలీలు పనుల కోసం వలసలు పోకుండా పనిచేసుకుంటున్నారని, వేసవికాలంలో పేదలకు ఈ పథకం అండగా నిలుస్తుందని చెప్పారు. ఈ పథకాన్ని నీరుగారిచేందుకు చట్టంగా ఉన్న ఈ పథకాన్ని మార్చారని, దీనివలన పేదల ఇబ్బంది పడే అవకాశం ఉందని చెప్పారు. ఈ పథకాన్ని మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం గానే కొనసాగించాలని, పేదలకు దూరం చేయకూడదని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రమేష్, ఆదుమ్ సాహెబ్, జి.అంజయ్య, నాయపాము ప్రభాకర్, నతానియేలు, నాయకులు తలపనేని రామారావు, రాయిని వినోద్ బాబు, గుడిపాటి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ వినియోగంపై ప్రత్యేక డ్రైవ్

సంతమాగులూరు మేజర్‌న్యూస్: సంతమాగులూరు పోలీసులు ఇటీవల అడ్డ రోడ్డు ప్రాంతంలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుండడంతో వాహన చోదకులకు అవగాహన కల్పించేందుకు సుమారు నెలరోజుల నుండి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి హెల్మెట్ వినియోగం పై అవగాహన పెంచుతూ ముందుకు సాగుతున్నారు. సీఐ వెంకటరావు ఎస్సై పట్టాభి రామయ్య ప్రత్యేక డ్రైవ్ చేపట్టిన వాహన చోదకులు హెల్మెట్ వినియోగించడంలో శ్రద్ధ చూపడం లేదు గడచిన వారం రోజులలో మూడు యాక్సిడెంట్లు జరుగుగా ముగ్గురు వాహన చోదకులు ప్రాణం కోల్పోయారు ఎస్సై పట్టాభి రామయ్య ప్రత్యేక డ్రైవ్ చేపట్టి శనివారం టోల్గేట్ వద్ద హెల్మెట్ లేని వారికి జరిమానా విధించి స్తోమత ఉన్న వారితో అక్కడికక్కడే హెల్మెట్ కొనుగోలు చేయించి ముందుకు సాగమంటున్నారు వాహన చోదకులు హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడు కోవాలని ఎస్సై పట్టాభి రామయ్య చేస్తున్న ప్రయత్నాల కు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# రైతన్న మీ కోసంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి




తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మంగళకుంట గ్రామంలో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర, రైతన్న మీ కోసం కార్యక్రమాలు మండల అధికారులు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు నంబుల లక్ష్మయ్య, గుమ్మా కాశయ్య పర్యవేక్షణలో జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే రైతుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. సాగును లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఐదు వ్యవసాయ సూత్రాల గురించి నీటి భద్రత డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ గురించి రైతులకు వివరించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళుతున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయని హామి ఇచ్చారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు దశాబ్దాల నాటి మార్కాపురం ప్రజల కల అయిన ప్రత్యేక జిల్లా ఏర్పాటుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదం తెలపడంపై నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే ఏడాదిలో వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సుభిక్షం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి పి.జ్యోత్స్న దేవి, ఏఓ బుర్రి చంద్రశేఖర్, ఈఓఆర్డీ రాఘవ రావు, పంచాయతీ సెక్రటరీ కాళంగా శ్రీనివాసులు, టిడిపి మండల అధ్యక్షులు చిన్నపరెడ్డి, మాజీ జడ్పిటిసి రావి భాషాపతి, బుద్ధి రామకృష్ణారెడ్డి, నంద్యాల కాశయ్య, కుందుకు సత్యనారాయణ రెడ్డి, తంగిరాల అనీల్,గిడ్డాలు, మేకల వెంకట్, గౌతుకట్ల సుబ్బయ్య, బొంబాయి వలి, కందుల చిట్టిబాబు, టి.శ్రీను, వెన్నా వెంకట రెడ్డి, కాళంగి పెద శ్రీను, షేక్ మహబూబ్, ఈర్ల పెద్ద కాశయ్య వలి, రాజారపు గురువయ్య, రైతులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




## బంగ్లాదేశ్ బ్యాడ్మింటన్ పోటీల్లో షేక్ నోమాయెర్‌కు ద్వితీయస్థానం

చీరాల, మేజర్‌న్యూస్: బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించిన బంగ్లాదేశ్ ఓపెన్ ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ పోటీల్లోలి మెన్స్ సింగిల్స్ విభాగంలో లిలిచీరాలకు చెందిన షేక్ నోమా యెర్ ద్వితీయ స్థానాన్ని సాధించాడు. ఈ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన షేక్ నోమాయెర్, రన్నరప్‌గా నిలిచి 850 అమెరికన్ డాలర్ల ప్రైజ్ మనీని సొంతం చేసుకున్నా డు.



## స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్రలో ఎమ్మెల్యే

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని రాచర్ల రోడ్డులో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం లో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. పట్టణ పరిశుభ్రత పచ్చదనం, ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను స్వచ్ఛంగా ఉంచుతూ స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంఆ స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, కమీషన్ ఈవి రమణబాబు, తహసీల్దార్ ఆంజనేయ రెడ్డి, పట్టణ నాయకులు, మున్సిపల్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య





చీరాల, మేజర్‌న్యూస్: చీరాల పట్టణంలోని అంబేద్కర్ భవన్లో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు మున్సిపల్ కార్మికులు ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం సంతోషకరమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆయన క్రైస్తవ సోదరులతో కలిసి కేక్ కట్ చేసి ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు అందరికీ ఆదర్శమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులకు చీరలు కూడా పంపిణీ చేశారు. ఈ సెమీ క్రిస్మస్ వేడుకలో యువ నాయకుడు మద్దులూరి గౌరీ అమర్నాథ్,చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్,మున్సిపల్ కమిషనర్ రషీద్,మున్సిపల్ చైర్మన్మిం చాలసాంబశివరావు,మున్సిపల్ వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య,చీరాల తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్,చీరాల తెలుగుదేశం పార్టీ మహిళా పట్టణ అధ్యక్షురాలు దర్శి నాగేంద్రమణి మున్సిపల్ కౌన్సిలర్లు మరియు వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు 5జి స్మార్ట్‌ఫోన్లు పంపిణీ




చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మున్సిపల్ కార్యాలయంలో శనివారం అంగన్వాడీ కార్యకర్తలకు 5జి స్మార్ట్‌ఫోన్లను అందజేసే కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ ముందడుగు వేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య స్వయంగా పాల్గొని అంగన్వాడీ సూపర్వైజర్లు, కార్యకర్తలు మరియు ప్రాజెక్టు ఆఫీసర్లకు ఫోన్లు అందజేసారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నదనిలిలి చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ఆర్థిక అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతుందని అభిప్రాయపడ్డారు. డిజిటల్ సాంకేతికత ద్వారా అంగన్వాడీ సేవలు మరింత పారదర్శకంగా, సమయానికి ప్రజలకు చేరగలిగే అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. 5జి స్మార్ట్‌ఫోన్ల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, పోషకాహార వివరాలు, హాజరు నమోదు మరియు ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలను మొబైల్ యాప్‌ల ద్వారా సమర్థవంతంగా నిర్వహించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో లిటీడీపీ యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్, మున్సిపల్ కమిషనర్ రషీద్,మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్యలి కౌన్సిలర్లు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## వంద శాతం విద్యార్థులు పాఠశాలలకు హాజరుకావాలి

**సూర్యప్రతినిధి, బాపట్ల**



వంద శాతం బాల బాలికలు పాఠశాలలకు హాజరు అయ్యేలా టీచర్లు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. శనివారం రాత్రి జిల్లా కలెక్టరేట్ మినీ వి సి హాల్ నందు స్కూల్ ఎడ్యుకేషన్ కు సంబంధించి బాల బాలికలు,టీచర్లు పాఠశాలలకు హాజరు, 10 వ తరగతికి సంబంధించి 100 రోజుల ప్రణాళిక, మధ్యాహ్నం భోజనం, సచివాలయం,వార్డు సచివాల యాలు, సంబంధించి వివిధ అంశాలపై యం పి డి ఓ లు,యం ఈ ఓ ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టీచర్లు, బాల బాలికలు వంద శాతం పాఠశాలలకు హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని డి ఈ ఓ ను ఆదేశించారు. మండల విద్యాశాఖ అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను వారానికి రెండు రోజులు తనిఖీ చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. 10 వ తరగతి విద్యార్థుల కు 100 రోజుల ప్రణాళికల చేసుకొని విద్యార్థుల చదువుకు అనుగుణంగా టీచర్లు చదివించాలని తెలిపారు. రోజు వారీ లక్ష్యాలను ఆ వారంలో నే పూర్తి చేయాలని, అదేవిధంగా తల్లికి వందనం పథకం ఇంకా జిల్లాలో కొందరి రాలేదని, ఏ కారణం చేత తల్లికి వందనం రాలేదని పరిశీలించి తల్లికి వందనం సంబంధించి పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని ఎంఈఓలను ఆదేశించారు. డి ఈ ఓ, డి.శ్రీనివాస్, గ్రామ వార్డు సచివాలయాల డి ఎల్ డి ఓ విజయలక్ష్మి పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని టిడిపి కార్యాలయంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి శనివారం అనారోగ్యంతో బాధపడుతున్న 53 మంది మందికి 12వ విడతలో మంజూరైన రూ.40,16,410లు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందచేశారు. ఇప్పటి వరకు నియోజక వర్గంలోని 763 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.66842029లు అందచేయడం జరిగిందన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ




యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పేదల పాలిట సియం సహాయనిధి వరంగా మారుతోందని యర్రగొం డపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ఎరిక్షన్ బాబు అన్నారు. శనివారం యర్రగొండపాలెం టిడిపి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా 29 మంది లబ్ధిదారులకు రూ.18,65,699 లు చెక్కులను ఎరిక్షన్ బాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల వెంగలరెడ్డి, బోగోలు వెంకట సుబ్బారెడ్డి, శనగ నారాయణ రెడ్డి, మంత్రు నాయక్, వేగినాటి శ్రీను, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# క్రీస్తు మార్గం అనుసరణీయం

## జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అంబేద్కర్ భవన్‌లో సెమీక్రిస్మస్ వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : డిఆర్‌డిఏ, వెలుగు ఆధ్వర్యంలో శనివారం ఒంగోలు అంబేద్కర్ భవనంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఏసుక్రీస్తు చూపిన ప్రేమ, జాలి, క్షమ మార్గాలు మనందరికీ అనుసరణీయమని కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. కేకు కట్ చేసి అందరికీ కలెక్టర్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ బి.చిన ఓబులేసు, డిఆర్‌డి ఎపిడి నారాయణ, డ్వామా పిడి జోసఫ్ కుమార్, ఏపీ సీపీడీసీఎల్ ఎస్.ఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఎస్.ఈ అశోక్, ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఎల్‌డిఎం రమేష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జాన్సన్, శ్రీధర్ రెడ్డి, కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## నిరంతరం ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తాం: ఎమ్మెల్యే

కనిగిరి, మేజర్‌న్యూస్: వెనుకబడిన కనిగిరి ప్రాంత పేద ప్రజల కోసం నిరంతరం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్ర నర సింహారెడ్డి అన్నారు. శనివారం స్థానిక అమరావతి గ్రాండ్‌లో జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కంటి పరీక్షలకు హాజరైన వారితో ఎమ్మెల్యే పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ముందుగా గత నెలలో కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికి శంకర కంటి ఆసుపత్రి డా.ధృవ కంటి పరీక్షలు చేశారు. కంటి వైద్య శిబిరానికి 98 మంది హాజరు కాగా వారిలో కంటి ఆపరేషన్‌కు 43మంది ఎంపికయ్యారు. కంటి ఆప రేషన్‌కు ఎంపికైన వీరిని ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనంలో శంకర కంటి ఆసుపత్రికి ఈనెల 21న అమరావతి గ్రౌండ్స్ నుంచి తరలి వెళ్లనున్నారు.

# హోరాహోరీగా రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు

## బాలుర, బాలికల పోటీల్లో ప్రకాశం జిల్లాదే హవా

పంగులూరు, మేజర్‌న్యూస్:మండల కేంద్రమైన పంగులూరులో జరుగుతున్న 44వ జూనియర్ బాల బాలికల ఖో ఖో పోటీల్లో రెండవ రోజైన శనివారం పోటీలు, హెూరాహెూరీగా జరిగాయి. రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ చైర్మన్ బాచిన చెంచు గరటయ్య ఆధ్వర్యంలో ఖో ఖో ఫెరడేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు మేకల సీతారామిరెడ్డి సారథ్యంలో రాష్ట్ర ఖో ఖో పోటీలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ముందుగా క్రీడాకారుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. బాచిన చెంచు గరటయ్య, సీతా రామరెడ్డి, కే.హనుమంతరావు, రఘు తదితరులు క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రోత్సహించారు. బాలురు, బాలికల జట్లలో ప్రకాశం జిల్లాకు చెందిన జట్లదే హవా అనిపించింది. శనివారం రాత్రికి వివిధ జిల్లాల మధ్య పోటీ జరిగి అందులో గెలుపొందిన జట్లు క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాయి. క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్న జట్లలో బాలుర విభాగానికి సంబంధించి ప్రకాశం, కర్నూలు, గుంటూరు, విశాఖపట్నం,విజయ నగరం, చిత్తూరు ,ఈస్ట్ గోదావరి, కృష్ణ జిల్లాలకు చెందిన జట్లు క్వార్టర్ ఫైనల్ కు చేరుకున్నాయి. బాలికల విభాగంలో అనంతపురం, విజయనగరం, కర్నూలు, చిత్తూరు, ప్రకాశం, తూర్పుగోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలు క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాయి.



అంతకుముందు బాలురవి భాగంలో కడప జిల్లా పై ఆరు పాయింట్ల తేడాతో ఈస్ట్ గోదావరి, నెల్లూరు జిల్లా పై 8 పాయింట్లు తేడాతో విశాఖపట్నం, వెస్ట్‌గోదావరి పై18 పాయి ంట్లు తేడాతో కర్నూలు, అనంతపురం పై రెండు పాయింట్లు తేడాతో గుంటూరు, శ్రీకాకుళం పై 12 పాయింట్ల తేడాతో చిత్తూరు, నెల్లూరు పై రెండు పాయింట్లు తేడాతో ఈస్ట్ గోదావరి, కడప పై రెండు పాయింట్లు తేడాతో విశాఖపట్నం, కర్నూలుపై రెండు పాయింట్లు తేడాతో విజయనగరం, గుంటూరు పై నాలుగు పాయింట్లు తేడాతో కృష్ణ, శ్రీకాకుళం పై 14 పాయింట్లు తేడాతో ప్రకాశం, ఈస్ట్ గోదావరిపై 16పాయింట్లు తేడాతో విశాఖపట్నం, వెస్ట్ గోదావరిపై 16తేడాతో విజయనగరం, చిత్తూరు పై 11 పాయింట్లు తేడాతో ప్రకాశం జిల్లా జట్లు విజయం సాధించాయి. బాలికల విభాగంలో నెల్లూరు పై ఒక్క పాయింట్ తేడాతో చిత్తూరు జిల్లా, కృష్ణ పై రెండు పాయింట్లు తేడాతో విశాఖపట్నం, కడప పై రెండు పాయింట్లు తేడాతో విజయనగరం, వెస్ట్ గోదావరి పై రెండు పాయింట్లు తేడాతో కర్నూలు, గుంటూరు పై 2 పాయింట్లు తేడాతో అనంతపురం, విశాఖపట్నం పై 22 పాయింట్లు తేడాతో చిత్తూరు, కృష్ణ పై 8 పాయింట్లు తేడాతో నెల్లూరు, విజయనగరంపై రెండు పాయింట్లు తేడాతో ప్రకాశం, వెస్ట్ గోదావరి పై 14 పాయింట్లు తేడాతో శ్రీకాకుళం, గుంటూరు పై నాలుగు పాయింట్లు తేడాతో ఈస్ట్ గోదావరి, నెల్లూరుపై ఆరు పాయింట్ల తేడాతో విశాఖపట్నం, కడప పై 2 పాయింట్లు తేడాతో ప్రకాశం, కర్నూలు పై రెండు పాయింట్లు తేడాతో శ్రీకాకుళం, కృష్ణపై ఆరు పాయింట్ల తేడాతో చిత్తూరు గెలుపొందాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోకో కార్యదర్శి కే హనుమంత రావు, ప్రకాశం జిల్లా అధ్యక్షులు వసంత రఘు బాబు, మండల టిడిపి అధ్యక్షులు రావూరి రమేష్, రోటరీ అధ్యక్ష కార్యదర్శులు బత్తుల వీరనారాయణ, రాయిని రామారావు, జడ్పిటిసి రాయని వెంకట సుబ్బారావు, బాచిన చౌదరి బాబు పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి సీఎం సహాయనిధి

### చెక్కుల పంపిణీలో ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి




దర్శి, మేజర్‌న్యూస్: పేదల పెన్నిధి సియం సహాయ నిధి ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్ద పీట వేస్తున్నారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి డా.గొట్టిపాటి లక్ష్మి అన్నారు. నియోజకవర్గంలోని 135 లబ్దిదారులకు రూ.82,36,297లు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు శనివారం గొట్టిపాటి లక్ష్మి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యార్డ్ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు కూరపాటి శ్రీను, మేడగం వెంకటేశ్వర రెడ్డి, మోడీ ఆంజనేయులు, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నా, నియోజకవర్గంలోని వివిధ హెూదాల్లో ఉన్న కూటమి శ్రేణులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత పట్టణంగా మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదాం

## 'స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్'లో ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్






చీమకుర్తి, మేజర్‌న్యూస్ : మున్సిపాలిటీలో ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించి ప్లాస్టిక్ రహిత పట్టణముగా చీమకుర్తి మున్సిపాలిటీని తీర్చిదిద్దుదామని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే బియన్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం చీమకుర్తి పట్టణంలో "స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛదివస్" కార్యక్రమంలో భాగంగా స్థానిక మెప్మా కార్యాలయం వద్ద పర్యావరణంలో అవకాశాలు" కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బి.ఎన్ విజయకుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని సెప్టిక్ ట్యాంక్ వర్కర్స్‌కు పి పి కిట్స్, వేస్ట్ పిక్కర్స్ కు ఐడి కార్డులు పంపిణీ, పాత వస్త్రము నుండి గుడ్డ సంచులు తయారు చేసి పంపిణీని ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. హెూం కంపోస్టింగ్ మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వలన ప్రజలు అనేక దీర్ఘకాలిక వ్యాధులు క్యాన్సర్ మొదలగు వచ్చే అవకాశం ఉన్నందున ప్లాస్టిక్‌ను పురపాలక సంఘం నందు పూర్తిగా నిషేధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మేరకు జ్యూట్ బ్యాగులు,గుడ్డ సంచులు వాడవలసినదిగా తెలిపి ఉన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆర్.బ్రహ్మయ్య, ఏఎంసీ చైర్మన్ మన్నం రాజేశ్వరిప్రసాద్, కౌన్సిలర్స్ గోరంట్ల అంజనీదేవి, గొల్లపూడి రమాదేవి,పట్టణ తెలుగు దేశంపార్టీ నాయకులు యడ్లపల్లి రాంబ్రహ్మం, కాట్రగడ్డ రమణయ్య, గొల్లపూడి సుబ్బారావు, కె.గంగాధర్, జి.కోటేశ్వరరావు, గంగుల శివ పార్వతి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ఎబియం పాలెంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో 20లక్షలతో కాలువ కల్వర్టులకు శంకుస్థాపన కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా ఇవ్వాలని ప్రజలకు సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, బహిరంగ మల విసర్జన చేయకూడదని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక, ఎంపిడిఓ ప్రసన్న దేవి, పంచాయతీ సెక్రటరీ శివ కోటేశ్వరరావు, తెలుగుదేశం నాయకులు ఏరువా మల్లికార్జున రెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, వల్లపునేని కాశయ్య, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తంగిరాల అశోక్‌రెడ్డి, జనసేన మండల పార్టీ కన్వీనర్ కేతి వెంకట మోహన మురళీ, మాజీ జడ్పిటిసి జంగిలి పిచ్చయ్య, దొడ్డ శేషాద్రి, చంటి, బోళ్ల బాలకృష్ణారెడ్డి, దేసు నాగేంద్ర బాబు, కడిమెట్ల శ్రీనివాస యాదవ్, కటికల దానం, కటికల శ్రీనివాసులు, రామ్‌శెట్టి కృష్ణ ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## బెల్ట్‌షాపులను నిర్మూలించాలని వినతి

పంగులూరు, మేజర్‌న్యూస్: కోటపాడు గ్రామంలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా మద్యాన్ని పారిస్తున్నాయని, ఈమద్యం వలన అనేక కుటుంబాలు సర్వనాశనం అయిపోతున్నాయని, వెంటనే ఈ షాపులను మూసివేసి కట్టడి చేయాలని కోట పాడు దళితులు కోరారు. శనివారం ఈ మేరకు తాసిల్దార్ సింగారావుకు వినతిపత్రం అందజేశారు. కోటపాడు గ్రామంలో నాలుగు బెల్ట్‌షాపులు నడుస్తున్నాయని, ఈ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి అనేకమంది జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. ఎస్సీ కాలనీలో ఈమద్య వలన ఆరు కుటుంబాలు విచ్ఛిన్నమైపోయాయని, భార్యాభర్తలు విడిపోయారని, వాళ్ళ పిల్లలు చదువులకు దూరమై, జీవితంలో నాశనం అయిపోతున్నాయని తెలిపారు. ఈనెల ఎనిమిదో తేదీన బెల్ట్ షాప్ లపై మహిళలు దాడి చేసి మద్యం సీసాలను తగులు పెట్టారని, ఎక్సైజ్ అధికారులు వచ్చి తనిఖీ చేసి మద్యం సీసాలు ఎక్కడా లేవని చెప్పారని, అయినా మరుసటి రోజు నుండే మళ్లీ ఆ నాలుగు బెల్ట్ షాపుల్లో మద్యం అమ్ముతున్నారని చెప్పారు. బెల్ట్ షాపుల నిర్వహణలో అధికారులు ,నాయకుల పాత్ర కూడా ఉందని, అందువల్లనే బెల్ట్ షాపులను ధైర్యంగా నడుపుతున్నారని వినతి పత్రంలో చెప్పారు. తక్షణమే ఈ బెల్ట్ షాపుల నిర్వాహకులపై చర్యలు తీసుకొని బెల్ట్ షాపులను ఆపివేయాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో కోటపాడు ఎస్సీ కాలనీకి చెందిన పేదలు పాల్గొన్నారు.

## మండల వీఆర్వోల సంఘం ఏకగ్రీవ ఎన్నిక



పంగులూరు, మేజర్ న్యూస్: పంగులూరు మండలం గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం నూతన కమిటీ ఎన్నిక శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయింది. అధ్యక్షులుగా అంబవరపు బాబయ్య, ఉపాధ్యక్షులుగా ఉదయగిరి సుమతి, కార్యదర్శిగా నూతలపాటి సుధాకర్, కోశాధికారిగా గొట్టిపాటి చంపారావు ఎన్నికైనట్లు అధ్యక్షుడు బాబయ్య తెలిపారు. ఈ కమిటీని తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగిందని చెప్పారు. గ్రామ రెవెన్యూ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సంఘం కృషి చేస్తుందని బాబయ్య తెలిపారు. నూతన కార్యవర్గానికి తాసిల్దార్ సింగారావు శుభాకాంక్షలు తెలిపారు.

## పర్యావరణాన్ని పరిరక్షణ అందరి బాధ్యత

పంగులూరు, మేజర్‌న్యూస్: పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి బాధ్యత అని మండల ప్రత్యేక అధికారి యం అనంతరాజు అన్నారు. మండలంను బూదవాడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పర్యావరణంలో అవకాశాలపై స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణహిత ఉత్పత్తులను ఉపయోగించాలని వాతావరణ అనుకూల వ్యవసాయ విధానాలను అవలంబించాలని మండల ప్రత్యేక అధికారి యం.అనంతరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మండలపరిషత్‌అభివృద్ధి అధికారి కె.స్వరూప రాణి, మండల తహసిల్దార్ పి.సింగారావు, డిప్యూటీ ఎంపీడీవో (ఎస్‌డబ్ల్యు) పి.శ్రీనివాసులరెడ్డి, మెడికల్ ఆఫీసర్ బాల రాజేశ్వరి, ఏపీఎం వెలుగు కోటేశ్వరరావు, ఏపీవో కె.సంతోషం, గ్రామ నాయకులు కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, కొమ్మారెడ్డి సుబ్బారెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి సచివాలయ సిబ్బందితోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





ప్రజాపద్దుల కమిటీ స్టడీ టూర్‌లో భాగంగా శనివారం చెన్నైలోని హోటల్ తాజ్ కొన్నేమారాలో కమిటీ చైర్మన్ కేసీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఇతర కమిటీ సభ్యులు

# వైభవంగా "వెంకటేశ్వర స్వామి" నగరోత్సవం

**516 కలశాలతో మహిళలు ఊరేగింపు- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బి.ఎన్.**





చీమకుర్తి, మేజర్‌న్యూస్: శ్రీ హరి హర క్షేత్రంలో శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి 21వ నగరోత్సవం శనివారం అంగరంగ వైభవముగా జరిగింది. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి 516 కలశాభిషేకం ఉదయం 7 గంటల నుండి ఇసుక బాబుసెంటర్ నందు గల శ్రీ సాక్షి రామలింగేశ్వర స్వామి వారి గుడి ప్రక్కన శ్రీకృష్ణ మందిరం నుండి గరుడ వాహనముతో మరియు 516 కలశములతో మహిళల ఊరేగింపుతో శ్రీహరిహరక్షేత్రంనకు తరలి వచ్చి శ్రీవెంకటేశ్వరస్వామి వారికి కలిశాభిషేకాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ హాజరైనారు. ఈ కార్యక్రమానికి విశేషంగా గోవింద స్వాములు, అయ్యప్ప స్వాములు భవాని స్వాములు శివ స్వాములు సర్వ దీక్ష స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో ఎమ్మెల్యే ఉగ్ర





హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హాజీపురం రెవిన్యూ పరిధిలోని కొండ దగ్గర సోషల్ పార్కులో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కనిగిరి శాసన సభ్యులు డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని కూటమి ప్రభుత్వం ప్రతి శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరుగుతుందన్నారు. అటవీ శాఖ సిబ్బంది, టిడిపి నాయకులు మహిళలతో పాల్గొని పార్కును శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసియంయస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, హనుమంతునిపాడు మండల టిడిపి అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, పామూరు పిఎసియస్ చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు, సీతారాంపురం చెరువు నీటి సంఘం అధ్యక్షులు కోటపాటి రమేష్ రెడ్డి, దొడ్డి చింతల సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, కనిగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు బలసాని కోటయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తి తిరుపాలు, చీకటి వెంకట సుబ్బయ్య, సుమిత్ర తిరుపతిరెడ్డి, టిడిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శనివారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేయర్ గంగాడ సుజాత, పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్యలతో పాటు టిడిపి నాయకులు, తెలుగు మహిళలు, కార్యకర్తలు ఈ వేడుకల్లో పాల్గొని కేక్‌ను కట్ చేశారు. యేసు క్రీస్తు పుట్టుక గురించి సందేశం ఇచ్చారు. క్రీస్తు మార్గం ఆచరణీయమని పిలుపునిచ్చారు.



## 29న జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

కొండపి, మేజర్‌న్యూస్: నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు కొండపి మండల రెవిన్యూ కార్యాలయం హైస్కూల్ స్థలదాత స్వర్గీయ బూదవాటి సోమయ్య నాయుడు జ్ఞాపకార్థంతో నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా దామచర్ల సత్య, యువసేన నేతి రవికుమార్ ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదిన నియోజకవర్గ కేంద్రం కొండపి హైస్కూల్లో నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలతో జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్నట్లు వారు తెలియచేశారు. మొదటి బహుమతి రూ. 60వేలు, ద్వితీయ బహుమతి రూ. 30వేలు, మూడవ బహుమతి రూ. 20వేలు, నాల్గవ బహుమతి రూ. 10వేలు ఇస్తున్నట్లు తెలియచేశారు. ఎంట్రీ ఫీజు రూ. 800లు చివరి తేదీ ఈ నెల 25న చెల్లించాలన్నారు. పూర్తి వివరాలకు సెల్ నెం.96662 54791 వై.శంకర్‌ను సంప్రదించాలన్నారు.

## పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలం

**- ఎంఇఓ రత్నం -**



కొమరోలు, మేజర్‌న్యూస్: పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలం అని కొమరోలు ఎంఇఓ 2 బి.వెంకట రత్నం గురువారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల కోసం పాఠశాలలో చేపట్టిన ముస్తాబు అనే కార్యక్రమాన్ని కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభించిన సందర్భంగా తెలియచేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రధానోపాధ్యాయులు శివ నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖాధికారి -2 బి.వి.వెంకటరత్నం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని పాఠశాలలో విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. ప్రతి రోజు ప్రార్థన సమయంలో 5ని.లు పాటు పరిశీలన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.శివ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతను గురించి అవగాహన కలిగి ఉండాలని ముస్తాబు కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అవసరమైన దువ్వెనలు, హ్యాండ్‌వాష్, సబ్బు, నెయిల్ కట్టర్లను అందుబాటులో ఉంచామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ పేరు తొలగింపుపై నిరసన



ఒంగోలు, మేజర్‌న్యూస్: మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో మహాత్మ గాంధీ పేరు తొలగించడం తగదని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జె. జయంతి బాబు పేర్కొన్నారు. శనివారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకానికి సంబంధించి గాంధీజీ పేరును తొలగించడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన జీవో కాపీలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు టి. శ్రీకాంత్, రావెళ్ళ వెంకట్రావు, మణి, చిరంజీవి, కె.శ్రీను, ప్రభుదాస్, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# పీపిటి పోటీల్లో సెంట్ ఆన్స్ విద్యార్థినికి బహుమతి

వేటపాలెం, మేజర్‌న్యూస్: సెంట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల కళాశాలకు చెందిన బి.టెక్ విద్యార్థిని ఒం లక్ష్మి జాతీయ స్థాయి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పోటీల్లో తొలి బహుమతి సాధించి కళాశాలకు గర్వకారణంగా నిలిచిందని కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ యస్. లక్ష్మణ రావు సంయుక్త ప్రకటనలో తెలిపారు. గుంటూరులోని కల్లం హరనాథరెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి స్టూడెంట్ టెక్నో మేనేజ్‌మెంట్ ఫెస్ట్ 'సంకల్ప్-2025" లో భాగంగా



జరిగిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పోటీల్లో ఈ విజయం సాధించినట్లు వారు పేర్కొన్నారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో రెండవ సంవత్సరం చదువుతున్న ఒం లక్ష్మి "గ్రీన్ హౌస్" అనే అంశంపై చేసిన ప్రజెంటేషన్‌కు జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. జగదీష్ బాబు తెలిపారు. ఈ విజయానికి విద్యార్థినిలోని ప్రతిభతో పాటు అధ్యాపకుల మార్గనిర్దేశం కారణమని సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. టి. కిరణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఒం లక్ష్మిని డా. సి. సుబ్బారావు (డైరెక్టర్, అక్రిడిటేషన్స్), ఆర్.వి. రమణమూర్తి (మేనేజర్-అడ్మినిస్ట్రేషన్), వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలిపారు.



## జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించిన 'చన్న'

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: బాపట్ల మున్సిపల్ హై స్కూల్ లో బాపట్ల జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ప్రదర్శన జరిగింది. ఈ ఎగ్జిబిషన్ పోటీలలో భట్టిప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల కు చెందిన ఉమామహేశ్వరరావు మాస్టర్ సైన్స్ ప్రాజెక్ట్ ఆటోమేటిక్ డిం అండ్ డీప్ హెడ్లైట్స్ కు టీచర్ విభాగంలో జిల్లా ద్వితీయ స్థానం సంపాదించడం జరిగింది. తద్వారా ఈ నెల 23,24 న విజయవాడ పోరంకి మురళి రిసార్ట్స్ లో జరిగే స్టేట్ కాంపిటీషన్స్ కు ఎంపికయింది. శనివారం బాపట్ల జిల్లా డీఈవో సింగ్ శ్రీనివాసరావు మరియు డీఎస్ఓ సాదిక్ మరియు అనేకమంది ఎంఈఓ ల సమక్షంలో మొమెంతో, సర్టిఫికేట్ ఉమామహేశ్వరరావుకు అందించి అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జున రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందలూరి రామ కోటేశ్వర రావు, మురళీధరరావు, కోటేశ్వరమ్మ, లక్ష్మీపార్వతి మొదలగు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.




## స్వచ్ఛ ఆంధ్రలో ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన విద్యార్థులు

బార్ల , మేజర్‌న్యూస్: పర్యావరణంలో అవకాశాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని అసోసియేట్ డీన్ ఇన్‌చార్జ్ డా. ఎన్. వినోద NSS అధికారి గౌతమి. ఈ అవగాహన కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యత, స్వచ్ఛత, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, వ్యర్థాల సరైన నిర్వహణ, పునర్వినియోగం వంటి అంశాలపై పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి, కళాశాల ప్రాంగణం, పరి సర ప్రాంతాల్లో ప్రజలకు స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 102 మంది NSS స్వచ్ఛంద సేవకులతో పాటు మిగిలిన బోధనా మరియు బోధనేతర సిబ్బంది కూడా చురుకుగా పాల్గొని పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు.

## పోలియో చుక్కలు వేయించండి

కర్లపాలెం,మేజర్‌న్యూస్: ఆరోగ్యవంతమైన సమాజం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీస్ రావు అన్నారు. కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు రావు మా ట్లాడుతూ 21వ తేదీ ఆదివారం జరుగు పల్స్ పోలియోలో 0- 5 వయస్సు గల పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలని ఆయన పిలుపునిచ్చారు. రెడ్ క్రాస్ సభ్యులతోపాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థుల ఉదారత




చీరాల, మేజర్‌న్యూస్: చీరాల లోని స్థానిక సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థులు తమ సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. కేవలం విలువల కూడిన విద్యనే కాకుండా, తోటివారికి సాయపడే మానవతా దృక్పథాన్ని అలవర్చుకున్న విద్యార్థులు, ఈ ఏడాది 'ఫన్ ఫేర్' కార్యక్రమం ద్వారా సేకరించిన రూ. 3,18,336 లతో పేద కుటుంబాలకు అండగా నిలిచారు. ప్రతి ఏటా బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల యాజమాన్యం నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా, ఈ సంవత్సరం నవంబరు 8న విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల సహకారంతో ఈ భారీ మొత్తాన్ని సేకరిం చారు. ఈ నిధులతో శనివారం సెమీ క్రిస్మస్‌ను పురస్కరించుకుని 43 పేద కుటుంబాల జీవనో పాధికి అవసరమైన రిక్షాలు, తోపుడు బండ్లు, సైకిళ్లు, ఇస్త్రీ పెట్టెలు, కుట్టు మిషన్లు మరియు నిత్యావసర వస్తువులతో పాటు మందులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ జీనా జేవియర్ మాట్లాడుతూ.. మానవతా హృదయంతో స్పందించి నిస్సహాయు లకు సాయం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, భగవంతుని ఆశీస్సులతో ఇలాంటి సేవా కార్యక్రమాలు తమ పాఠశాలలో ఇంకా మరెన్నో జరగాలని ఆమె ఆకాంక్షించారు.

## క్రమశిక్షణకు మారుపేరు మౌంట్‌పోర్ట్






రేపల్లె, మేజర్‌న్యూస్: ఉత్తమ ఫలితాలకు క్రమశిక్షణకు మారుపేరుగా మౌంట్ పోర్ట్ పాఠశాల విద్యార్థులకు సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ రవిబాబు తెలిపారు. శనివారం మౌంట్ పోర్ట్ పాఠశాలలో వార్షిక స్పోర్ట్స్ డే వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసిఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏం పి డి ఓ మాట్లాడుతూ దృఢ సంకల్పం ఆత్మవిశ్వాసం బలమైన కోరిక ఉన్నచోట విజయం వచ్చి తీరుతుందన్నారు. పాఠశాల యొక్క అభివృద్ధి క్రమశిక్షణతో కూడిన విద్య అన్ని రంగాలలో మౌంట్ ఫోర్ట్ అంటే తల ఎత్తి చూసినట్లు ముందంజలో ఉండటం గురించి చాలా గొప్పగా ప్రశంసించారు. తరగతుల వారీగా విద్యార్థులు తమ తమ క్రీడా నృత్యాలు ప్రదర్శించారు. శిశు తరగతి విద్యార్థుల నుండి అందరూ తమ తమ నైపుణ్యంతో క్రీడా నృత్యాలు అందరిని ఆకర్షించాయి. ఈ విద్యా సంవత్సరం అనేక రంగాలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు, మెడల్స్ అందచేశారు. కార్యక్రమంలో ఫాదర్ క్రాంతి, పాఠశాల పూర్వ విద్యార్థిని వి. రమ్య, పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ ప్రదీప్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంజినీరింగ్ కళాశాలలో పారిశ్రామిక సదస్సు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ (MSME) కళాశాల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్నోవేషన్ కౌన్సిల్ సంయుక్తంగా పారిశ్రామికవేత్త అవగాహన కార్యక్రమంను శనివారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ఇంజినీరింగ్ విద్యార్థుల్లో వ్యాపార దృక్పథం, ఆవిష్కరణాత్మక ఆలోచనలు, స్వయం ఉపాధిపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా. ఎన్. రమాదేవి, ప్రిన్సిపాల్, బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలబీ ముప్పలనేని శ్రీనివాస రావు, గౌరవ అధ్యక్షులు, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీబీ మానం నాగేశ్వర రావు, కార్యదర్శి, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ. ఈకార్యక్రమానికి ముఖ్య వక్తగా డా. కె. ఎల్. ఎస్. రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్, MSME, విశాఖ పట్నం హాజరయ్యారు.లి ఆయన తన ప్రసంగంలో దేశాభివృద్ధిలో పారిశ్రామికవేత్తల పాత్ర ఎంతో కీలకమని తెలియజేస్తూ, MSME ద్వారా అందుబాటులో ఉన్న వివిధ శిక్షణా కార్యక్రమాలు, ఆర్థిక సహాయం, స్టార్టప్ పథకాలు, ఇంక్యుబేషన్ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో పారిశ్రామిక ఆలోచనలను మేల్కొలిపిన ప్రేరణాత్మక కార్యక్రమంగా నిలిచింది.



## సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే మాలకొండయ్య

వేటపాలెం, మేజర్‌న్యూస్ : వేటపాలెం మండలం దేశాయిపేటలోని కల్వరి సీయోను మినిస్ట్రీస్ చర్చి ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ముఖ్య అతిథిగా హాజరై క్రైస్తవ మత పెద్దలతో కలిసి కేక్ కట్ చేసి క్యాండిల్స్ వెలిగించారు. అనంతరం క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రేమ, దయ, క్షమాగుణాలు ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలన్న క్రీస్తు బోధనలు ఆచరణీయమని అన్నారు. నియోజకవర్గ పరిధిలో క్రైస్తవుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రముఖ ఇవాంజిలిస్ట్ యడం రవిశంకర్ మాట్లాడుతూ మంచి మనసు కలిగిన ఎమ్మెల్యే మాలకొండయ్య క్రీస్తు బోధనలను అనుసరించి ప్రజలకు మేలు చేస్తారని ఆకాంక్ష వ్యక్తం చేశారు. మంచి వారికి జీసస్ ఎప్పుడూ తోడుగా ఉంటారని, ఎమ్మెల్యేకు దేవుని దీవెనలు ఉండాలని అన్నారు. చర్చి నిర్వాహకుడు చార్లెస్ పెన్ని ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో డిప్యూటీ ఎమ్మార్వో శ్రీకాంత్, ఎస్సై జనార్ధన్, పాస్టర్ రాజేష్, డాక్టర్ బాబురావు, డాక్టర్ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భగీరథ ప్రయత్నం చేసిన పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఇంటింటికి కుళాయి ద్వారా సురక్షితమైన త్రాగునీరు అందించే లక్ష్యంతో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత కే పవన్ కళ్యాణ్ అమరజీవి జలధార పథకానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఉపముఖ్యమంత్రి కి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరవుతు అనూ రాధ అన్నారు. శనివారం భట్టిప్రోలు విలేకరులతో ఆమె మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటి జలాలను అందించేందుకు జనసేన అధినేత పవనన్న చేసిన భగీరథ ప్రయత్నం ఫలించిందని ఆమె అన్నారు. అమరజీవి జలధార పథకానికి శ్రీకారం చుట్టి, కూటమి ప్రభుత్వం ఇచ్చిన మరో హామీని నెరవేరుస్తున్న పవన్ కళ్యాణ్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అనూరాధ పేర్కొన్నారు.



## మాజీ సైనికుడి మృతి

నిజాంపట్నం, మేజర్ న్యూస్: నిజాంపట్నం గ్రామానికి చెందిన మాజీ సైనికుడు మేత్ర పాండురంగారావు (80) అనారోగ్యంతో శనివారం తన నివాసంలో మృతి చెందాడు ఈయన ఆర్మీలో, దేశానికి తన సేవలందించారని ఈ సందర్భంగా మాజీ సైనికుల అధ్యక్షుడు కెప్టెన్ సుల్తాన్, మాజీ సైనికుడు మరియు టిడిపి నిజాంపట్నం టౌన్ పార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాబు, ముస్లిం అధ్యక్షుడు తాజుద్దీన్, సుబేదార్ ఖాదర్ వలీ, కాజా అల్లి బాబు, వైదుల్లా ఖాన్, అన్వర్, మరియు మాజీ సైనికులు కలిసి పాండురంగారావు మృతదేహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కు నీలిమ ప్రాజెక్ట్ ఎంపిక



వేటపాలెం, మేజర్ న్యూస్: బాపట్ల మున్సిపల్ హైస్కూల్లో శనివారం నిర్వహించిన జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలలో వేటపాలెం గర్ల్స్ హైస్కూల్ ఉపాధ్యా యిని బత్తుల నీలిమ ప్రదర్శించిన ప్రకృతి వనరులతో సుస్థిరాభివృద్ధి ప్రాజెక్ట్ ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. జిల్లాలోని 25 మండలాల నుంచి వచ్చిన ప్రాజెక్టుల మధ్య ఆమె ప్రతిభను చాటుకున్నారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజినీ తెలిపారు. బాపట్ల జిల్లా డీఈవో శ్రీనివాససింగ్ నీలిమను అభినందిస్తూ మెమెంటో, ప్రశంసాపత్రం అందజేశారు. ఈ నెల 24న విజయవాడ సమీపంలోని పోరంకిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఆమె పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు నీలిమకు శుభాకాంక్షలు తెలిపారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల




# పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి: ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కనిగిరి ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని హనుమంతునిపాడు వెళ్లే రహదారిలో గల భైరవ వన క్షేత్రం ఏకో టూరిజం పార్కులో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. అక్కడ రాళ్లను ఏరివేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ వాతావరణ కాలుష్య నివారణకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సమాజానికి మేలు చేయాలన్నారు. అటవీ శాఖ పార్కులో అపరిశుభ్రంగా ఉండడంతో టిడిపి కార్యకర్తలు, అధికారులతో కలసి రాళ్లు ఏరివేసి గడ్డి తొలగించి శుభ్రం చేయడం జరిగిందన్నారు.



### రైల్వేస్టేషన్ నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

కనిగిరి మండలంలోని కలగట్ల వద్ద గల రైల్వే స్టేషన్ నిర్మాణం పనులను రైల్వే సిఈఓ రణధీర్ రెడ్డి, బద్దయ్య, నాగభూషణంలతో కలసి పరిశీలించారు. రైల్వే లైన్, స్టేషన్‌ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మనేని వెంకటరెడ్డి, రాచమళ్ల శ్రీనివాసులురెడ్డి, కె.మారుతీకుమార్, కె.నాగప్రసాద్, సానికొమ్ము తిరుపతిరెడ్డి, గాయం తిరుపతిరెడ్డి గుడిపాటి ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.





# పరిశుభ్రంగా ఉందాం.. ఆరోగ్యంగా జీవిద్దాం

**మొదటి పేజీ తరువాయి** సమక్షంలో ప్రజలకు అవగాహన కల్పించే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని, పల్స్ పోలియో కార్యక్రమాన్ని, ముస్తాబు అనే మూడు కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రజలచే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. తొలుత ఈ నెల 21న నిర్వహించనున్న పల్స్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీలో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి కళావతి, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర రావు, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, డిడి సోషల్ వెల్ఫేర్ లక్ష్మా నాయక్, ఇరిగేషన్ ఎస్.ఈ వరలక్ష్మి, మండల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.








# అంగన్‌వాడీ సిబ్బందికి ఫోన్లు పంపిణీ చేసిన ఎరిక్షన్‌బాబు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ టీచర్లు, వర్కర్లకు ప్రభుత్వం అందిస్తున్న అధునాతన 5జి స్మార్ట్ ఫోన్లు యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి , ఎన్నికల హామీలను 18నెలల్లోనే అమలు చేశామన్నారు. అంగన్‌వాడీ టీచర్లు, వర్కర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఎ.లక్ష్మిబాయి, ఎంపిడిఓ ప్రసూన దేవి, సర్పంచ్ చిత్తూరి హారిక, పంచాయతీ సెక్రటరీ శివ కోటేశ్వరరావు, టిడిపి నాయకులు మాబు, టిడిపి మాజీ మండల కన్వీనర్ ఏరువ మల్లిఖార్జున రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తంగిరాల అశోక్‌రెడ్డి, జనసేన మండల పార్టీ అధ్యక్షులు కేతి వెంకట మోహన మురళీ, బట్టు సుధాకర్‌రెడ్డి, తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షులు పప్పతి సుబ్బారావు, వల్లపునేని కాశయ్య, జంగిలి పిచ్చయ్య, దొడ్డ శేషాద్రి, చంట తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల కలెక్టర్‌కు సీఎం చంద్రబాబు ప్రశంసలు

**మొదటి పేజీ తరువాయి** ప్రశంసలు రెవెన్యూ అధికారులకే చెందుతాయని కలెక్టర్ చెప్పారు. అందరూ కలిసి పనిచేయడంతోనే భూ సమస్యలు పరిష్కారానికి మార్గం ఏర్పడుతుందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులంతా కలిసి పనిచేయడం సంతోషదాయకం అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతా అంశాలను అధికారులు పరిగణలోకి తీసుకుని బాగా పనిచేయాలన్నారు. నిషేధిత భూముల జాబితా నుంచి పట్టా భూములను తొలగించాలని ఇప్పటి వరకు జిల్లాలో 1,527 అర్జీలు నమోదయ్యాయన్నారు. సెప్టెంబర్ నెల నుంచి 597 అర్జీలు పరిష్కారమయ్యాయన్నారు. మిగిలిన 930 అర్జీలు పెండింగ్‌లో ఉండగా ఈరోజు 42 అర్జీలపై రెవెన్యూ దస్త్రాల పరిశీలన, విచారణ చేపట్టారు. నిషేధిత భూముల జాబితా నుంచి పట్టా భూములను తొలగించడం, హక్కుదారులకి భూమి కేటాయిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం ముఖ్యమన్నారు. అలాగే చుక్కల భూమి జాబితాలో నుంచి చుక్కలను తొలగించడం, జాబితా నుంచి పట్టా భూములను తొలగించి హక్కుదారులకు కేటాయించడం ప్రాధాన్యమన్నారు. రెవిన్యూలో భూ సమస్యలు పరిష్కరించడం చాలా ముఖ్యమన్నారు. వాటిని పరిష్కరించేలా కృషి చేయడం జీవితంలో విజయానికి సంకేతం అన్నారు. ప్రజలతో చక్కగా మెలగాలన్నారు. భూ సమస్యల పరిష్కారంలో రెవెన్యూ దస్త్రాలు, అడంగులు తదితరమైనవి పక్కాగా విచారించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, జిల్లా సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ ఏడి అల్తాఫ్, కలెక్టరేట్ విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, వెబ్ ల్యాండ్ ఈడీఎం కుమార్ రాజన్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని బీచ్‌ల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

**మొదటి పేజీ తరువాయి** వేటపాలెం మండలం రామాపురం గ్రామంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య, జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బాపట్ల జిల్లాలోని బీచ్‌ల అభివృద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారని తెలిపారు. బీచ్‌లకు అనుసంధానంగా నేషనల్ హైవే రోడ్ల అభివృద్ధికి కూడా ఆదేశాలు జారీ చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పొట్టి సుబ్బయ్య పాలెం నుంచి నిజాంపట్నం వరకు ఉన్న అన్ని బీచ్‌లను పరిశుభ్రంగా ఉంచడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఇకపై ప్రతి శుక్రవారం, సోమవారం ,బీచ్‌ల పరిశుభ్రతపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు.

మన బీచ్‌లు - మన కుటుంబం - మన గ్రామాలు, అనే భావనతో పరిశుభ్రత కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. బీచ్‌ల సమీప గ్రామాల్లో ప్రతి ఇంటికి మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు, మహిళలు-పురుషుల కోసం వేర్వేరుగా సామూహిక మరుగుదొడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంత ఏర్పాటు చేయాలని డ్వామా పీడీకి ఆదేశాలు ఇచ్చారు. పర్యాటకుల సంఖ్య పెరగడం ద్వారా ప్రజల తలసరి ఆదాయం కూడా పెరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా చీరాల ఎమ్మెల్యే యం.యం.కొండయ్య మాట్లాడుతూ, చీరాల బీచ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని ముఖ్యంగా రామాపురం బీచ్‌కు వారానికి సుమారు 20 వేల మందికి పైగా పర్యాటకులు వస్తున్నారని తెలిపారు. అందరికీ అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జిల్లా కలెక్టర్‌తో చర్చించామని చెప్పారు. ఈ ప్రాంతంలో మరుగుదొడ్లు లేని కుటుంబాలకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. బీచ్‌లో ఏర్పడిన గండ్లను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని కాంట్రాక్టర్లతో చర్చించినట్లు తెలిపారు. 2026 జనవరి ఒకటి నుంచి బీచ్‌కు వచ్చే పర్యాటకులకు అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకొస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అంతకు ముందు విద్యార్థులతో నిర్వహించిన పరిశుభ్రత ర్యాలీని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పీఎం సూర్యఘర్, స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర, ఎంఎస్‌ఎంఈ, ప్రకృతి వ్యవసాయం వంటి అంశాలపై ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు, సీపీఓ ఏ.ఎస్. రాజు, డీఎంహెచ్ఓ డాక్టర్ విజయమ్మ, డ్వామా పీడీ విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజలు, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.




# శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలి: సిపిఐ




వేటపాలెం, మేజర్‌న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల సందర్భంగా శనివారం చీరాల నియోజకవర్గంలోని అయోధ్య నగర్, దేశాయిపేట, వేటపాలెం రెడ్ల బజార్, గడియార స్తంభం సెంటర్లలో సిపిఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మాజీ మండల కార్యదర్శి పి. వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల సామ్యూల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చినా సగటు ప్రజల జీవన స్థితిగతులు మెరుగుపడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలపై సిపిఐ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తోందన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం దేశ భవిష్యత్తుకు ప్రమాదకరమని విమర్శించారు. సిపిఐ సీనియర్ నాయకుడు మేడ వెంకటరావు మాట్లాడుతూ, విశాఖ ఉక్కు పరిరక్షణ ఉద్యమంపై అధికార పార్టీలు స్పష్టమైన వైఖరి తీసుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణతో పాటు విద్య, వైద్యం సామాన్యులకు అందుబాటులో ఉండాలంటే ప్రభుత్వ నియంత్రణ అవసరమని పేర్కొన్నారు. డిసెంబర్ 26న చీరాలలో జరగనున్న సిపిఐ శతాబ్ది మహాసభకు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చెత్త సేకరణకు తోపుడు బండ్లు ప్రారంభం

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు గ్రామపంచాయతీ వారు గ్రామంలో చెత్తను సేకరించేందుకు 4 తోపుడు బండ్లను ప్రారంభించారు. చెత్త బండ్లను ఎక్కువగా చెత్త సమస్య ఉండే ప్రాంతాల్లో మరియు ముస్లిం కాలనీలలో పంచాయతీ సిబ్బంది తిరుగుతారన్నారు ప్రజలు చెత్తను పంచాయతీ బండ్లలో వేయాలని ఎం.పి.డి.ఓ జి.శ్రీనివాసరావు కోరారు. రహదారుల వెంబడి చెత్తను వేయవద్దని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఇంకొల్లు గ్రామపంచాయతీ సర్పంచ్ ఏజర్ల ప్రసన్నసెమిన్ బాబు, పంచాయతీ సెక్రటరీ రామసుబ్బారెడ్డి, అడ్డగడ వెంకటేశ్వర్లు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

రేపల్లె, మేజర్‌న్యూస్: పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు సూచించారు. శనివారం పట్టణంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర రేపల్లె పురపాలక సంఘం ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ సందర్భంగా పట్టణంలో విద్యార్థిని విద్యార్థులు ప్రజా ప్రతినిధులు అధికారులు సచివాలయ ఉద్యోగులు తో ర్యాలీ మానవహారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని అరవపల్లి రోడ్డులో డివైడర్ పై మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తాము నివసిస్తున్న ప్రాంతాలలో మొక్కలు నాటి పచ్చదనానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని కోరారు. కమిషనర్ కే సాంబశివ రావు మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలో పచ్చదనం పరిశుభ్రత పట్ల అవగాహన కల్పిస్తూ మొక్కలు నాటుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ యడ్లపల్లి కిషోర్, కూటమి నాయకులు టిడిపి జనసేన బిజెపి నాయకులు పట్నంలోని పలు విద్యాసంస్థల విద్యార్థిని విద్యార్థులు ర్యాలీ మానవహారం నిర్వహించారు.



## అద్దంకిలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ర్యాలీ



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణం లోని మున్సిపల్ ఆధ్వర్యంలో 3 వ శనివారం సందర్భంగా స్వర్ణాంధ్ర బి స్వచ్ఛఆంధ్ర ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ మేనేజర్ శ్రీదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పట్టణ పుర వీధుల్లో ర్యాలీ అనంతరం కార్యాలయం వద్ద సిబ్బందికి అవగాహన కార్యక్రమం జరిగింది. పరిసరాల పరిశుభ్రత, వర్మీ కంపోస్టు తయారీ విధానం పై మున్సిపల్ వర్కర్లకు మరియు మెప్మా సిబ్బందికి అవగాహన కల్పించారు. అంతేకాకుండా పట్టణ పరిధిలో ఉన్న విండ్రోకంపోస్ట్ ప్లాంట్ నందు తయారు చేసిన విండ్రో కంపోస్ట్ ఎరువును టెర్రస్ గార్డెన్ మరియు హోమ్ గార్డెన్ నిర్వహించే వారికీ అందజేయడం జరిగింది. అనంతరం సిబ్బంది చేత పరిసరాల పరిశుభ్రత పై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మెప్మా సీఎంఎం సత్యవతి ఆర్పీలు పాల్గొన్నారు.

# వెలుగు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



బాపట్ల, మేజర్‌న్యూస్: లోటస్ పాండ్ రిసార్ట్ మీటింగ్ హాల్ సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్.లవన్న ప్రాజెక్ట్ డైరెక్టర్ , డి.ఆర్.డి.ఏ వారు పాల్గొని క్రీస్తు జననం గురించి వివరించి అందరూ కూడా ప్రేమ, అహింస మార్గంలో నడుస్తూ జీవితంలో మంచి పేరు తెచ్చుకోవాలని ఇతరుల పట్ల దయతో మెలగాలని తెలియజేసినారు. జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి ద్రాక్షావలి మాట్లాడుతూ ప్రాజెక్టులో ఉన్నటువంటి అందరూ కూడా మహిళలతో మంచిగా ఉంటూ వారి అభివృద్ధికి పాటుపడి దేవుని మార్గంలో నడుస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని తెలియజేసినారు. పాస్టర్ సుధీర్ కుమార్ గారు మాట్లాడుతూ క్రీస్తు మనుషుల కోసం వారి పాపాలను తొలగించు డానికి ఏ రకంగా శిలువ ఎక్కటం జరిగింది అనేది వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది అందరూ దేవుని పాటలు పాడుతూ ఉత్సాహంగా పాల్గొనటం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటలు పోటీలలో విజేతలగా నిలిచినటువంటి వారికి బహుమతులను ముఖ్యఅతిథి యస్.లవన్న గారి చేతుల మీదగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపిఎంలు సుబ్బారావు, రవీంద్ర, లక్ష్మణాచారి, రవి, ఏపిఎంలు,సీసీలు , మండల సమాఖ్య అధ్యక్షులు మరియు అకౌంటెంట్లు పాల్గొన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలో జై భీమ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం పట్టణంలోని ఎమ్మెస్సార్ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి స్పెషల్ గెస్ట్‌గా బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ హాజరై వేడుకలను ప్రారంభించారు. అలాగే ఆర్డీవో శ్రీమతి గ్లోరియా, తహసీల్దార్ శ్రీమతి సలీమా, సబ్ రిజిస్ట్రార్ జగన్మోహన్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ వేడుకల్లో సంగీత పాటలతో అలరించారు. అతిథులు మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ అంటేనే ప్రేమ, శాంతి, ఐక్యతకు ప్రతీక అని, ఏసుక్రీస్తు బోధించిన ప్రేమ శాంతి అలవర్చుకొని సమాజంలోని ప్రతి ఒక్కరు సోదర భావంతో మెలగాలని సూచించారు. సమాజంలో సామరస్యాన్ని పెంపొందించడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని అభినందించారు. సందర్భంగా బాపట్ల జిల్లా ఎస్పీ ఆర్డీవో ఎంఆర్ఓ సబ్ రిజిస్టర్ దళిత జర్నలిస్టులు ఆధ్వర్యంలో క్రిస్మస్ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జై భీమ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు, సభ్యులు పాల్గొని పరస్పరం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.



## క్యాన్సర్ క్యాంపు విజయవంతం

బాపట్ల, మేజర్‌న్యూస్: లయన్స్ క్లబ్ ఆఫ్ బాపట్ల టౌన్ బాపట్ల ప్రాంతీయ ఉపాధ్యాయ సమాఖ్య, ఎన్ జీ ఓ ల సహకారంతో కిమ్స్ చక్ర క్యాన్సర్ హాస్పిటల్ గుంటూరు వారి ఆధ్వర్యంలో స్థానిక ఎన్ జీ ఓ హోమ్‌లో శనివారం క్యాన్సర్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంప్ కి షుమారు 180 మంది హాజరు అయ్యారు. వైద్యుల సూచన మేరకు అవసరం అయిన వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. కిమ్స్ చక్ర హాస్పిటల్ వైద్యులు , సిబ్బంది, లయన్స్ క్లబ్ ఆఫ్ బాపట్ల టౌన్ అధ్యక్షులు ఎమ్ జె ఎఫ్ లయన్ దండే యజ్ఞానారాయణ, కార్యదర్శి లయన్ గణేశుల శివరామకృష్ణ, కోశాధికారి లయన్ బొనిగల రాజేంద్రప్రసాద్, బాపట్ల జిల్లా కోఆర్డినేటర్ ఎమ్ఎజెఎఫ్ లయన్ గోపాళం రఘుపతి రావు, జోన్ చైర్మన్ లయన్ అలపర్తి శ్రీనివాస రావు, లయన్ ఇక్కుర్తి శ్రీనివాసరావు, లయన్ వక్కలగడ్డ శ్రీనివాసరావు, లయన్ కోళ్లపూడి సుధాకర్ గుప్తా, లయన్ దండే ప్రియాంక గార్లు పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రతోనే ఆరోగ్యం

పర్చూరు, మేజర్‌న్యూస్: శనివారం పర్చూరులో జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పర్చూరు నియోజకవర్గ అధికారి లవన్న పాల్గొన్నారు తొలుత పర్చూరు పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ఎంపీడీవో కార్యాలయ వద్ద నుండి బొమ్మలు సెంటర్ వరకు పారిశుధ్య పరిశుభ్రత గురించి ర్యాలీ నిర్వహించారు అనంతరం బొమ్మల సెంటర్లో ప్రజలు ఉద్దేశించి మాట్లాడుతూ. పరిసరాల పరిశుభ్రతతోనే మానవుని ఆరోగ్యం ముడిపడి ఉందని. గృహాల నుండి వచ్చే వ్యర్థాలను పంచాయతీ వారు ఏర్పాటు చేసిన. వినియోగించుకోవడం వలన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి. మస్తాన్ రావు వీఆర్వో శ్రీనివాస రావు భాస్కరరావు పంచాయతీ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## పర్యావరణం ప్రతి ఒక్కరి బాధ్యత

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: పర్యావరణం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇంకొల్లు మండల తహశీల్దారు ఏవీఎస్ శ్రీనివాస్ శర్మ సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారము స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని వీలైనంతగా తగ్గించాలని కోరారు. దుకాణాల యజమానులు కూడా ప్లాస్టిక్ నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. మండల అభివృద్ధి అధికారి జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిశుభ్రత ఉండాలంటే బ్లీచింగ్ పెనాయిల్ తో పాటు మురుగు కాలువల పూడిక తీయించాలని సిబ్బందికి సూచించారు. ఇంకొల్లు గ్రామపంచాయతీ నుండి ప్రదర్శన నిర్వహించి స్థూపం సెంటర్‌లో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వరి పంటపై శాస్త్రవేత్తల పరిశీలన



చీరాల రూరల్ మేజర్ న్యూస్: చీరాల మండలం కావూరి వారి పాలెం పంచాయతిలో శనివారం బాపట్ల వ్యవసాయ కళాశాల దత్తత గ్రామమైన వరి పంట పొలాలను శాస్త్రవేత్తలు పరిశీలించారు. పంటలో కనబడుతున్న తెగుళ్ళ, పురుగుల సమస్యలు ఏవీ ఉన్నాయో రైతుల నుండి తెలుసుకుని, వాటి నివారణకు అవసరమైన చర్యలు, ఎలాంటి మందులు వాడాలో రైతులకి వివరించారు. పర్యవేక్షణలో వ్యవసాయ శాస్త్రవేత్తలు హరిత పూర్వప్పు సరస్సు లలితా,విజయ్ కుమార్,విజయ ప్రకాష్, పాల్గొన్నారు. చీరాల వైయస్సార్ రైతు విభాగ నాయకులు కావూరు రమణారెడ్డిలి, స్థానిక రైతులు అలాగే కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి పరిసరాల పరిశుభ్రతపై తమ నివాస ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి సి రవిచంద్రకుమార్ సూచించారు శనివారం శ్రీ ఏ బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రేపల్లె ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర (ఎస్ ఏ ఎస్ ఏ) కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. టి సి రవి చంద్ర కుమార్ అధ్యక్షత మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా గ్రామాలలో పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా. ఎమ్ నరసయ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని విద్యార్థులను కోరారు. తదుపరి స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్రా కోఆర్డినేటర్ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎమ్ దాసు మాట్లాడుతూ చెత్తను వేరు చేసి సక్రమంగా పారవేయడం, నీటి వనరుల సంరక్షణ, పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యాలుగా పేర్కొన్నారు. ప్రతి పౌరుడు తన బాధ్యతను గుర్తించి స్వచ్ఛతను జీవిత విధానంగా అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా పరిశుభ్రమైన వాతావరణంతో పాటు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఎన్ సి సి ఆఫీసర్ కె బాలగురవయ్య,అభిప్రాయపడ్డారు. స్వచ్ఛతే ఆరోగ్యానికి మూలమని, స్వచ్ఛ ఆంధ్రే స్వర్ణ ఆంధ్రకు మార్గమని ఈ సందర్భంగా ఆంగ్ల అధ్యాపకులు డా. ఐ. కేశవ రావు స్పష్టం చేశారు.



## ఆరోగ్యానికి శుభ్రత తొలిమెట్టు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: పరిశుభ్రత ఆరోగ్యంకు తొలిమెట్టు అని అందరూ పచ్చదనం పరిశుభ్రత పాటించాలని మండల ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మి అన్నారు. కర్లపాలెం పంచాయతీ లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. మొక్కలు నాటండి, ప్లాస్టిక్ నిషేధించండి అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి,ఎంపీడీఓ శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోస్ శ్రీనివాసరావు, పద్మావతి ఉపాధ్యాయులు ఇన కొల్లు పోలీసు రావు, సంతోష్, ఉదయ్ కుమార్, టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు పిట్ల వసంతరెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కరిముల్లా ఖాన్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వమిత్వతో సామాజిక ఆర్థిక సాధికారత



కర్లపాలెం, మేజర్‌న్యూస్: గ్రామాలలో సామాజిక–ఆర్థిక సాధికారతను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం స్వమిత్వ పథకం ను ప్రవేశ పెట్టిందని ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ సొంత ఆదాయ వనరుల గుర్తింపు, ఆస్తుల పరిరక్షణ పై వి ఆర్ ఓలు,కార్యదర్శులు,సర్వేయర్లు,డిజిటల్ అసిస్టెంట్ లకు ఒక రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాల ద్వారా పంచాయతీ ఆదాయం పెంచుకోవాలన్నారు.ఇంటి పన్నులు నూరుశాతం వసూలు చేసి పంచాయతీ ల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. డిప్యూటీ ఎంపీడీఓలు ఐనంపూడి శ్రీనివాసరావు, డి.పద్మావతి తదితరులు పాల్గొన్నారు



## ఛత్రపతి శివాజీ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

కర్లపాలెం, మేజర్ న్యూస్: ఏమి ఆశించకుండా పేదలకు వారం వారం సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని మండల ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మి అన్నారు. శ్రీఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ బాపట్ల ఆధ్వర్యంలో, కర్లపాలెం మండల పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు 21 కుటుంబాలకు క్రిస్మస్ సందర్భంగా 10 కేజీలు బియ్యంను అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు పెనుమెత్స శివాజీ రాజు మాట్లాడుతూ మా వంతు సహాయంగా బియ్యం, రగ్గులు, నిత్యవసర సరుకులు ,అనారోగ్యంగా ఉన్నవారికి ఆర్థిక చేయూత, అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీఓ ఐనంపూడి శ్రీనివాసరావు, డి.పద్మావతి ,టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు పిట్ల వసంతరెడ్డి, గ్రంథాలయ శాఖాధికారి రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.



## పల్స్‌పోలియో విజయవంతం చేయండి

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు ఆరోగ్య కేంద్రంలో ఆదివారం జరగబోయే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని జయ ప్రదం చేయాలని ఇంకొల్లు మండల వైద్యాధికారి డాక్టర్ టి.అంజలి పిలుపునిచ్చారు. హై స్కూల్ విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది తో ఇంకొల్లు స్థూపం సెంటర్లో మానవహారాన్ని ఏర్పాటు చేశారు. ఐదు సంవత్సరాల్లోపు పిల్లలందరికి రెండు పోలియో చుక్కలు వేయించి పోలియో మహమ్మారిని తరిమి వేయాలని నినాదాలు చేశారు. ప్రదర్శనలో సిహెచ్ఓ కోటేశ్వరరావు, సూపర్‌వైజర్లు, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాజిక సేవకుడు ఖాదర్ హుస్సేన్‌కు సత్కారం



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: స్వగ్రామం కాకపోయినప్పటికి తను నివశిస్తున్న గ్రామానికి సేవచేయాలనే తపనతో ఇంకొల్లులో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న షేక్ ఖాదర్ హుస్సేన్‌ను ఇంకొల్లు మండల అభివృద్ధి అధికారి ఘట్టా శ్రీనివాసరావు శాలువాతో సత్కరించారు. ఖాదర్ హుస్సేన్ స్వగ్రామము కృష్ణా జిల్లా ఉయ్యూరు. 1970లో ఇంకొల్లు ప్రాంతానికి వలసవచ్చి కూరగాయలు వ్యాపారం ప్రారంభించారు. అలా వచ్చిన ఆయన ఇంకొల్లులోనే స్థిరపడిపోయారు. గత పది సంవత్సరాలుగా ఇంకొల్లు గ్రామంలో సామాజిక సేవలు చేస్తూ ఉన్నారు. మొక్కలు పెంచడం ఆయన దినచర్యలో భాగంగా చేస్తున్నారు. కరోనా సమయంలో గ్రామపంచాయతీలోని 45 మంది పారిశుధ్య కార్మికులకు దుస్తులు, కూరగాయలు అందజేశారు. శనివారం రోజు ఆయన పుట్టిన రోజు సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణంలో పారిశుధ్య కార్మికుల ఆనందోత్సవాల మధ్య పుట్టినరోజును జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఏజర్ల ప్రసన్న, పంచాయతీ సెక్రెటరీ రామసుబ్బారెడ్డి, అడ్డగడ వెంకటేశ్వర్లు ఆయనకు శాలువా, పూల దండలు వేసి సన్మానించారు. అనంతరము కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. 45 మంది పారిశుధ్య కార్మికులకు దుస్తులు అందజేశారు. తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్రను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి

పిట్లవానిపాలెం, మేజర్‌న్యూస్: స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర ను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని బాపట్ల డివిజనల్ అభివృద్ధి అధికారి సిహెచ్ విజయలక్ష్మి అన్నారు. డిసెంబర్ థీమ్ పర్యావరణంలో అవకాశాలు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పిట్లవాని పాలెం మండల కేంద్రం పిట్లవానిపాలెం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో డిడిఓ సిహెచ్ విజయలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. మండల స్థాయి అధికారులు గ్రామస్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. వ్యక్తిగత పరిశుభ్రతకు అవగాహన కల్పిస్తూ విద్యార్థుల చేతి వేళ్ళ గోర్లను డిడిఓ కత్తిరించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిడిఓ విజయలక్ష్మి మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర ను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛతను జీవన విధానంగా సమాజం మార్చుకునేందుకు ఉద్యమ స్థాయిలో ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకువెళ్లాలని డి డి వో విజయలక్ష్మి పిలుపునిచ్చారు.

## స్వామిత్వపై సచివాలయ సిబ్బందికి ఒక్కరోజు శిక్షణ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: గ్రామ పాలన వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దటంలో స్వామిత్వ శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని డిప్యూటీ ఎంపీడీవో ఎన్. కుమారస్వామి తెలిపారు. నిజాంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీల సొంత ఆదాయ వనరుల (ఓఎస్ఆర్) పెంపొందించుకునే విధానంపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు గ్రేడ్–1 నుండి 6 వరకు ఈ ఏలు ,వీఆర్వోలు, మరియు విఎస్ లు పాల్గొని గ్రామపంచాయతీల స్వంత ఆదాయాన్ని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం స్వామిత్వ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎలా ఉపయోగించుకోవాలో ఈ శిక్షణ కార్యక్రమంలో తెలియజేశారు. స్వామిత్వ సర్వే డ్రోన్ మ్యాపింగ్, ఆస్తులు గుర్తింపు, పన్నుల విధానం, మెరుగుదల ద్వారా గ్రామపంచాయతీల ఆర్థిక స్థితిని బలోపేతం చేసే అంశాలపై శిక్షణ దారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో ఆదాయ వనరులు పెరిగి అభివృద్ధి కార్యక్రమాలకు మరిన్ని నిధులు సమకూరుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, వీఆర్వోలు, సర్వేర్లు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా డాక్టర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు.



## ముక్కోటి ఉత్సవాల నిర్వహణపై సమావేశం

అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండలో ముక్కోటి ఉత్సవాల నిర్వహణపై పాలకమండలి సమావేశం. మండలం సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం పాలకమండలి సమావేశం శనివారం జరిగింది. ఈనెల 30వ తారీఖున జరగబోవు ముక్కోటి ఏకాదశి, వచ్చేనెల 16వ తారీకు జరగబోవు స్వామివారి తెప్పోత్సవం గురించి పాలకమండలి సమావేశంలో చర్చించారు. ఈ ఉత్సవాల నేపథ్యంలో భక్తులు ఎక్కువగా దర్శనానికి వచ్చేటట్లుగా చూడడానికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని పాలక మండలి అధ్యక్షులు చుండూరి మురళీ సుధాకర్ రావు అసిస్టెంట్ కమిషనర్ , కార్యనిర్వాహణ అధికారి మదమంచి తిమ్మనాయుడు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వామివారి వైకుంఠ ద్వారం దర్శనం, గుడి ప్రాంగణమంతా బాగా చక్కగా పూల తోటి అలంకారం, స్వామివారి దర్శనం తీర్థప్రసాదాలు అందరికీ ఇచ్చేట్లుగా నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు వంగల హరి శంకరావధాని ,కోటా లక్ష్మీనారాయణ, ఎస్ ఎస్ ఆర్ ఆచార్యులు, పాలకమండలి సభ్యులు ఉన్నారు.

## ఘనంగా పెన్షనర్ల దినోత్సవ వేడుకలు



మార్టూరు, మేజర్‌న్యూస్: మార్టూరు లో పెన్షనర్ల దినోత్సవం శనివారం ఘనంగా జరిగినది. పెన్షనర్ల ఆశజ్యోతి నాకారా చిత్రపటానికి, విగ్రహానికి అతిథులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చీఫ్ జస్టిస్ వై. వి చంద్రచూడ్ గారికి జోహారులర్పించారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా నాయకులు రావుల బాపయ్యగారిని, కరి కమలేశ్వరరావుగారిని మార్టూరు సంఘం పక్షాన ఘనంగా సత్కరించారు. అద్దంకి, ఇంకొల్లు యూనిట్ల నాయకులు మార్టూరు నాయకులను అభినందించారు. స్తో హాజరై పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. 70–80 సంవత్సరాలు పూర్తి చేసుకున్నవారిని, పది వేల రూపాయల జనరల్ ఫండ్ ఇచ్చిన దాతలను సంఘం పక్షాన సత్కరించారు.

# విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఎమ్మెల్యే ఉగ్ర అన్నారు. శనివారం మండల కేంద్రమైన వెలిగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నియోజకవర్గ శాసనసభ్యులు డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిబడ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు పలు సూచనలు



చేశారు. ఈ ముస్తాబు లక్ష్యాలు పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రతను అలవాటుగా మార్చడం, గదుల నిర్మాణం పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో యంఈఓ దాసు ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు గౌసియా బేగం, డిసియంయస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, యంపిపి రామన మహాలక్ష్మి, జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, మాజీ డిసియంయస్ చైర్మన్ బీరం వెంకటేశ్వర రెడ్డి, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు నాయకులు పాల్గొన్నారు.



## కుక్క దాడి ఘటనపై మంత్రి అనగాని స్పందన

రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణంలో కుక్క కాటుకి 8 మంది విద్యార్థులు గురయ్యారని తెలుసుకున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెంటనే స్పందించి మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు కు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు మంత్రి అనగాని ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు శనివారం పశు సంవర్ధక సహాయ సంచాలకులు డాక్టర్ నాంచారయ్య మండల పశువైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ లతో చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో ఉన్న కుక్కలన్నింటికీ వ్యాక్సిన్ శాస్త్ర చికిత్సలు చేయించాలని పురపాలిక కమిషనర్ సూచించారు. పట్టణంలో ఉన్న కుక్కలని పట్టించి వాటికి మందు ఏటీఎంతోపాటు శస్త్ర చికిత్సలు చేయించాలని మునిసిపల్ కమిషనర్ కే సాంబశివరావును ఆదేశించారు. ఈ మేరకు కమిషనర్, పశుసంవర్ధక శాఖ సంచాలకులతో సమావేశం నిర్వహించారు. స్నేహ యానిమల్ సొసైటీ వారితో ఒప్పందం కుదుర్చుకుని త్వరలో పట్టణంలోనే కుక్కలన్నింటికీ టీకా మందు వేయడంతోపాటు కుక్కల సంతతి పెరగకుండా శస్త్ర చికిత్సలు చేయించేందుకు నిర్ణయించినట్లు ఈ సందర్భంగా కమిషనర్ చెప్పారు.



## జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించిన 'చన్న'

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: బాపట్ల మున్సిపల్ హై స్కూల్ లో బాపట్ల జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ప్రదర్శన జరిగింది. ఈ ఎగ్జిబిషన్ పోటీలలో భట్టిప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల కు చెందిన ఉమామహేశ్వరరావు మాస్టర్ సైన్స్ ప్రాజెక్ట్ ఆటోమేటిక్ డిం అండ్ డీప్ హెడ్లైట్స్ కు టీచర్ విభాగంలో జిల్లా ద్వితీయ స్థానం సంపాదించడం జరిగింది. తద్వారా ఈ నెల 23,24 న విజయవాడ పోరంకి మురళి రిసార్ట్స్ లో జరిగే స్టేట్ కాంపిటీషన్స్ కు ఎంపికయింది. శనివారం బాపట్ల జిల్లా డీఈవో సింగ్ శ్రీనివాసరావు మరియు డీఎస్ఓ సాదిక్ మరియు అనేకమంది ఎంఈఓ ల సమక్షంలో మొమెంతో, సర్టిఫికేట్ ఉమామహేశ్వరరావుకు అందించి అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జున రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందలూరి రామ కోటేశ్వర రావు, మురళీధరరావు, కోటేశ్వరమ్మ,లక్ష్మీపార్వతి మొదలగు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక పంచాయతీలో పనిచేస్తున్న 40 మంది పారిశుద్ధ్య కార్మికులకు శనివారం ఎర్రగొండపాలెం తెలుగు దేశం నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు చేతుల మీదుగా 40 మందికి పంచాయతీ కార్మికులకు బట్టలు, సబ్బులు,



నూనె, చెప్పులు అందచేశారు. ఈ సందర్భంగా గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ కార్మికులకు సౌకర్యాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక, ఎంపిడిఓ ప్రసూన దేవి, పంచాయతీ సెక్రటరీ శివ కోటేశ్వరరావు, తెలుగుదేశం మాజీ మండల కన్వీనర్ ఏరువా మల్లిఖార్జున రెడ్డి, జనసేన మండల పార్టీ కన్వీనర్ కేతి వెంకట మోహన మురళీ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తంగిరాల అశోక్ రెడ్డి, టిడిపి నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, దొడ్డ శేషాద్రి, మాజీ జడ్పిటిసి జంగిలి పిచ్చయ్య, మైనార్టీ నాయకులు ఎస్‌కె మంజూరు, కొప్పుల సుబ్బారెడ్డి, చంటి, దేసు నాగేంద్ర బాబు, రావికింది కడిమెట్ల శ్రీనివాస యాదవ్, రామ్‌శెట్టి, కృష్ణ, నరసింహారావు, సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పొదుపుతూనే జీవితం ఆనందమయంపై పోటీలు: ఈఈ శ్రీనివాసులు

దర్శి, మేజర్‌న్యూస్: సమాజంలోని ప్రతి ఒక్కరి జీవితం పొదుపుతూనే ఆనందమయం అవుతుందని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఇందన పొదుపును అలవరచుకోవాలని దర్శి విద్యుత్ శాఖ ఈఈ పి.శ్రీనివాసులు కోరారు. పట్టణంలో విద్యార్థులకు ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు ఇంధనం పొదుపుపై వ్యాసరచన పోటీలను విద్యుత్ శాఖ నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.రవికుమార్, పట్టణ విద్యుత్ ఎఇ డిఎ సచ్చన్ కుమార్, రూరల్ ఏఈ వేణుగోపాల్, వివేకానంద స్కూల్ కరస్పాండెంట్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణకు మారుపేరు మౌంట్‌పోర్ట్






రేపల్లె, మేజర్‌న్యూస్: ఉత్తమ ఫలితాలకు క్రమశిక్షణకు మారుపేరుగా మౌంట్ పోర్ట్ పాఠశాల విద్యార్థులకు సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ రవిబాబు తెలిపారు. శనివారం మౌంట్ పోర్ట్ పాఠశాలలో వార్షిక స్పోర్ట్స్ డే వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసిఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏం పి డి ఓ మాట్లాడుతూ దృఢ సంకల్పం ఆత్మవిశ్వాసం బలమైన కోరిక ఉన్నచోట విజయం వచ్చి తీరుతుందన్నారు. పాఠశాల యొక్క అభివృద్ధి క్రమశిక్షణతో కూడిన విద్య అన్ని రంగాలలో మౌంట్ ఫోర్ట్ అంటే తల ఎత్తి చూసినట్లు ముందంజలో ఉండటం గురించి చాలా గొప్పగా ప్రశంసించారు. తరగతుల వారీగా విద్యార్థులు తమ తమ క్రీడా నృత్యాలు ప్రదర్శించారు. శిశు తరగతి విద్యార్థుల నుండి అందరూ తమ తమ నైపుణ్యంతో క్రీడా నృత్యాలు అందరిని ఆకర్షించాయి. ఈ విద్యా సంవత్సరం అనేక రంగాలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు, మెడల్స్ అందచేశారు. కార్యక్రమంలో ఫాదర్ క్రాంతి, పాఠశాల పూర్వ విద్యార్థిని వి. రమ్య, పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ ప్రదీప్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## స్వచ్ఛ ఆంధ్రలో ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన విద్యార్థులు

బార్ల , మేజర్‌న్యూస్: పర్యావరణంలో అవకాశాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని అసోసియేట్ డీన్ ఇన్‌చార్జ్ డా. ఎన్. వినోద NSS అధికారి గౌతమి. ఈ అవగాహన కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యత, స్వచ్ఛత, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, వ్యర్థాల సరైన నిర్వహణ, పునర్వినియోగం వంటి అంశాలపై పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి, కళాశాల ప్రాంగణం, పరి సర ప్రాంతాల్లో ప్రజలకు స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 102 మంది NSS స్వచ్ఛంద సేవకులతో పాటు మిగిలిన బోధనా మరియు బోధనేతర సిబ్బంది కూడా చురుకుగా పాల్గొని పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు.

## పోలియో చుక్కలు వేయించండి

కర్లపాలెం,మేజర్‌న్యూస్: ఆరోగ్యవంతమైన సమాజం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీస్ రావు అన్నారు. కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు రావు మా ట్లాడుతూ 21వ తేదీ ఆదివారం జరుగు పల్స్ పోలియోలో 0– 5 వయస్సు గల పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలని ఆయన పిలుపునిచ్చారు. రెడ్ క్రాస్ సభ్యులతోపాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంజినీరింగ్ కళాశాలలో పారిశ్రామిక సదస్సు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ (MSME) కళాశాల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్నోవేషన్ కౌన్సిల్ సంయుక్తంగా పారిశ్రామికవేత్త అవగాహన



కార్యక్రమంను శనివారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ఇంజినీరింగ్ విద్యార్థుల్లో వ్యాపార దృక్పథం, ఆవిష్కరణాత్మక ఆలోచనలు, స్వయం ఉపాధిపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా. ఎన్. రమాదేవి, ప్రిన్సిపాల్, బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలబీ ముప్పలనేని శ్రీనివాస రావు, గౌరవ అధ్యక్షులు, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీబీ మానం నాగేశ్వర రావు, కార్యదర్శి, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ. ఈకార్యక్రమానికి ముఖ్య వక్తగా డా. కె. ఎల్. ఎస్. రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్, MSME, విశాఖపట్నం హాజరయ్యారు. ఆయన తన ప్రసంగంలో దేశాభివృద్ధిలో పారిశ్రామికవేత్తల పాత్ర ఎంతో కీలకమని తెలియజేస్తూ, MSME ద్వారా అందుబాటులో ఉన్న వివిధ శిక్షణా కార్యక్రమాలు, ఆర్థిక సహాయం, స్టార్టప్ పథకాలు, ఇంక్యుబేషన్ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో పారిశ్రామిక ఆలోచనలను మేల్కొలిపిన ప్రేరణాత్మక కార్యక్రమంగా నిలిచింది.



## వెంకటేశ్వర్లు మృతి టిడిపికి తీరనిలోటు

◆ మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు

దర్శి, మేజర్‌న్యూస్: టిడిపి కార్యకర్త నాగండ్ల వెంకటేశ్వర్లు మృతి టిడిపి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు అన్నారు. మండలంలోని ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన మండలంలోని టిడిపి కార్యకర్త నాగేండ్ల వెంకటేశ్వర్లు మరణించగా ఉయ్యాలవాడ గ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి దర్శి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ అధ్యక్షులు పుల్లల చెరువు చిన్నా, గొర్రె సుబ్బారెడ్డి, పనిదపు చిన వెంకట రామయ్య, గుర్రం బాలకృష్ణ, నాదెండ్ల సుబ్బారావు తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాపారావు మాట్లాడుతూ టిడిపి ఆ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసాని ఇచ్చారు.

సూర్య
www.suryaa.com



## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: 'స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా శనివారం కె. పల్లెపాలెంలో ఒంగోలు డివిజన్ డెవలప్మెంట్ ఆఫీసర్ సి. హెచ్ సువార్త పాల్గొని పలు సూచలు చేశారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణంలో భాగంగా ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటవల్సిందిగా ప్రోత్సహించారు. ఎస్‌డబ్ల్యుపిసి షెడ్ ఆవరణలో జరుగుతున్న స్వచ్ఛత కార్యక్రమాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మరింత సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. దక్షిణ కె. పల్లెపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు వ్యక్తిగత పరిశుభ్రతలో భాగంగా విద్యార్థులు చేత హ్యాండ్ వాష్ చేయించి, పరిశుభ్ర పాటించేలా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కృష్ణ, జిఎస్‌డబ్ల్యుఎస్ డిప్యూటి ఎంపిడివో జీ. నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ డా. జే. సంపత్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ పేరు తొలగింపుపై నిరసన



ఒంగోలు, మేజర్‌న్యూస్: మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పదకంలో మహాత్మ గాంధీ పేరు తొలగించడం తగదని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జె. జయంతి బాబు పేర్కొన్నారు. శనివారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉపాధి హామీ పధకానికి సంబంధించి గాంధీజీ పేరును తొలగిండచం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన జీవో కాఫీలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు టి. శ్రీకాంత్, రావెళ్ళ వెంకట్రావు, మణి, చిరంజీవి, కె. శ్రీను, ప్రభదాస్, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## భారత ఆహార సంస్ధను సందర్శించిన కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్ధులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల నందు త్రితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్ధులు వారి కోర్సుల్లో భాగంగా శనివారం నగరంలోని భారత ఆహార సంస్ధను సందర్శించారు. ఈ కార్యక్రమానికి ఎఫ్‌సిఐ సిబ్బంది తమ డివిజనల్ మేనేజర్ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల్లో ఉండే ఆహార దాన్యాలపై వచ్చే వివిధ రకాల నిల్వ పురుగులు, అవి నష్ట పరిచే విధానాలు, వాటి నివారణకు యాజమాన్యానికి ఎఫ్‌సిఐ అవలంభిస్తున్న కొత్త రకాల రసాయన, రసాయనేతర పద్ధతులు గురించి సుధాకర్ వివరించారు. ఆహార ధాన్యాల నాణ్యతను పరిరక్షించడం, ఫోర్టిఫైడ్ ఆహారం ఉపయోగాలను శివకుమార్ వివరించారు. ముఖ్యంగా డిపో కార్యక్రమాలు అయినటువంటి ఆహారదాన్యాల సేకరణ, నిల్వ, తరలింపు, నిల్వాలు, పంపిణీ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌సిఐ, మేనేజర్లు తంగరాజు, వెంకటేష్, ఎఫ్‌సిఐ సిబ్బంది అదే విధంగా అగ్రికల్చరల్ కళాశాల అసిస్టెంట్ పొఫెసర్లు, డాక్టర్ చైతన్య, గౌతమి, విద్యార్ధులు పాల్గొన్నారు.





# మహిళల ఆరోగ్యం, ఆర్థికాభివృద్ధికి చంద్రబాబు పెద్దపీట

### అంగన్‌వాడీ కార్యకర్తలకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసిన గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: మహిళల ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పలు పథకాలను ప్రవేశపెట్టారని, అంగన్‌వాడీల సేవలు మరింత విస్తృత పరిచే కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం 5జి ఫోన్‌లను అందచయడం అభినందనీయమని దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి డా.గొట్టిపాటి లక్ష్మి అభిప్రాయపడ్డారు. పట్టణంలో ఐసిడియస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం దర్శి నియోజక వర్గంలోని 334 మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు, 15 మంది సూపర్‌వైజర్లకు మొత్తం 344 మందికి 5జి ఫోన్లు అందచేశారు. ఈసందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ మహిళల భద్రత, మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అంగన్ వాడీలను బలోపేతం చేస్తుందన్నారు. కార్యక్రమం లో మహిళలందరూ బాధ్యతగా సమాజాభివృద్ధికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కల్పన, అంగన్‌వాడీ సిడిపిఓ ఆర్.పరిమళ, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీను, మేడగం వెంకటేశ్వర రెడ్డి, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నా, నియోజకవర్గంలోని వివిధ హెూదాల్లో ఉన్న కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మాలకొండలో మహా అన్నదానం



పామూరు, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం మాలకొండలో వెలసిన శ్రీమాల్యాద్రి లక్ష్మి నరసింహస్వామి ఆలయం వద్ద శనివారం భక్తి సేవలకు అద్దం పట్టేలా మహాన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో ఉన్న మల్లిఖార్జున రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ అధినేత డా.పి.మల్లిఖార్జున రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత అన్నదానం ఏర్పాటు చేశారు. రవణమ్మ మెమోరియల్ మల్లిఖార్జున రెడ్డి స్పెషాలిటీ హాస్పటల్‌తో యువ సముద్రం ఫౌండేషన్ నెక్స్‌జెన్ రోబోటిక్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా డా.మల్లిఖార్జున రెడ్డి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎముకలు, కీళ్ల సంబంధిత సమస్యలపై వైద్య సేవాభావనతో ముందుకొచ్చిన డా.మల్లిఖార్జున రెడ్డి ఆరోగ్య సేవలను వృత్తిగా కాకుండా ధర్మంగా భావిస్తూ తన సేవా సంకల్పాన్ని మరోసారి చాటారు. దేవస్థానం అర్చకులు డా.మల్లిఖార్జున రెడ్డిని శాలువాతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందచేశారు. పుణ్యక్షేత్రానికి తరలివచ్చిన వేలాది భక్తులకు భోజనం అందించడం పట్ల దేవస్థానం నిర్వాహకులు, భక్తులు డా.మల్లిఖార్జన రెడ్డిని అభినందించారు. భక్తి, వైద్య, సేవ, మానవత్వం ఈ మూడింటిని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్న డా.మల్లిఖార్జున రెడ్డి సేవా మార్గం పలువురికి ఆదర్శంగా నిలుస్తోందని భక్తులు పేర్కొన్నారు.

# గెలుపు ఓటములకు సమానంగా చూడాలి

### – రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల –

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ముండ్లపాడు గ్రామంలో క్రిస్మస్ సందర్భంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. క్రీడా ప్రాంగణంలో రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్‌ను ప్రారంభించి క్రీడాకారులకు కరచాలనం చేసి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ టిడిపి హయాంలో నియోజకవర్గంలో క్రీడల కోసం మినీ స్టేడియాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని, క్రీడలకు ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా చూడాలని, క్రీడాకారులు ఎప్పటికి గ్రామీణ క్రీడలను గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుల మార్తాల సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ బైలడుగు బాలయ్య, సీనియర్ నాయకులు గంజి వీరయ్య, స్థానిక సర్పంచ్ కడియం శేషగిరిరావు, టిడిపి సీనియర్ నాయకులు హుస్సేన్ ఖాన్, నంది శ్రీను, కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ పీరాఖాన్, టోర్నమెంట్ నిర్వాహకులు బొమ్మినేని వెంకటేశ్వర్లు, శివపురం మురళీ, మండ్ల రంగ నాయకులు, బైనగారి ప్రభాకర్, వినుకొండ ప్రేమ్ కుమార్, ఓబయ్య, అరిగెల వీర నారాయణ, టోర్నమెంట్ యూత్ సభ్యులు, క్రీడాకారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షణ అందరి బాధ్యత



పంగులూరు, మేజర్‌న్యూస్: పర్యావరణాన్ని పరిరక్షిం చడం అందరి బాధ్యత అని మండల ప్రత్యేక అధికారి యం అనంతరాజు అన్నారు. మండలము బూదవాడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పర్యావరణంలో అవకాశా లపై స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం నిర్వహించారు. పర్యా వరణహిత ఉత్పత్తులను ఉపయోగించాలని వాతావరణ అనుకూల వ్యవసాయ విధానాలను అవలంబించాలని మండల ప్రత్యేక అధికారి యం.అనంతరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మండలపరిషత్‌అభివృద్ధి అధికారి కె.స్వరూప రాణి, మండల తహసిల్దార్ పి.సింగారావు, డిప్యూటీ ఎంపీడీవో (ఎస్‌డబ్ల్యు) పి.శ్రీనివాసులరెడ్డి, మెడికల్ ఆఫీసర్ బాల రాజేశ్వరి, ఏపీఎం వెలుగు కోటేశ్వరరావు, ఏపీవో కె.సంతోషం, గ్రామ నాయకులు కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, కొమ్మారెడ్డి సుబ్బారెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి సచి వాలయ సిబ్బందితోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.